విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శుక్రవారం 01 ఆగస్టు 2025 8 పేజీలు

నేటి నుంచి సీపీఐ ఎన్టీఆర్ జిల్లా మహాసభలు

- ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్
- నేడు వేలాది మందిలో జగ్గయ్యపేటలలో భారీ ర్యాలీ
- తరలిరానున్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : నూరు వసంతాల ఎంతో చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ద్వితీయ ఎన్టీఆర్ జిల్లా మహాసభలు ఈ ఆగస్టు 1వ తేదీ నుండి ఘనంగా జరగనున్నాయి. 1వ తేదీ శుక్రవారం జరగనున్న భారీ ప్రదర్శనలో వేలాది మంది కార్యకర్తలు పాల్గొనటానికి సిద్ధంగా ఉన్నారు. రెండు రోజులుగా పట్టణంలో ఎర్రజెండాలను, తోరణాలను, ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తూ సీపీఐ కార్యకర్తలు కోలాహలంగా కనిపిస్తున్నారు. చిల్లకల్లు నుండి బలుసుపాడు సెంటర్ వరకు, కోదాడ రోడ్డు నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ఎర్రజెండాల రెపరెపలతో పట్టణం ఎరుపుమయంగా మారింది. ఈ సందర్భంగా డిపో సెంటర్లో ఉన్న సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సీనియర్ కమ్యూనిస్టు నాయకులు మహ్మద్ మన్సూర్ స్మారక స్థూపాన్ని రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ ఆవిష్కరించనున్నారు. ప్రదర్శన అనంతరం బలుసుపాడు రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో (పిల్లల మర్రి వెంకటేశ్వర్లు సభావేదిక) ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ సందేశాన్ని ఇవ్వనున్నారు. జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ సభాధ్యక్షులుగా జరిగే ఈ కార్యక్రమాల్లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లివిల్సన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. కోటేశ్వరరావు, మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గాభవాని, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్రబాబు, ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి బుడ్డి రమేష్, విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చుండూరు సుబ్బారావు, వల్లంకొండ బ్రహ్మం, తూము కృష్ణయ్య, సీపీఐ సీనియర్ నాయకులు వట్టి కొండ చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యులు ఎం.ప్రకాశ రావు, జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు పున్నం నరసింహా రావు, తిరువూరు నియోజకవర్గ -మిగతా 2 లో ...

నిలకడగా వరద

- ప్రకాశం బ్యారేజీ గేట్లఎత్తి సముద్రంలోకి 2.30 లక్షల నీరు
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం
- కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రకాశం బ్యారేజీ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కృష్ణమ్మ, వరద పరిస్థితిని పర్యవేక్షిస్తున్న కలెక్టర్ డా. జి.లక్ష్మీశా

విశాలాంధ్ర-విజయవాడ: కృష్ణా నదికి వరద ప్రవాహం నిలకడగా కొనసాగుతోంది. పులిచింతల నుంచి వరద నీరు నిలకడగా వస్తోందని.. దీంతో ప్రకాశం బ్యారేజ్ అన్ని గేట్లు పైకిఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నామని, లోతట్టు ప్రాంతాలపై పూర్తి అప్రమత్తంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలంలో పర్యటించారు. చినలంక, పెద్దలంక, ఫెర్రీ తదితర ప్రాంతాలను సందర్శించి.. వరద ఉద్ధృతి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ బ్యారేజీకి ఎగువన, దిగువన ఉన్న ప్రాంతాల ప్రజలను అప్రమత్తం -మిగతా 2 లో ...

నిండుకుండలా టెయిలాండ్

పులిచింతలకు 2,12,618 క్యూసెక్కుల నీరు విడుదల

విశాలాంధ్ర-రెంటచింతల : మండలంలోని సత్రశాల వద్ద నున్న నాగార్జునసాగర్ టెల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు రిజర్వాయర్ 14 క్రస్ట్ గేట్లు ద్వారా 2,12,618 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఎస్ఈ వెంకటరమణ, ఈఈ సుబ్రమణ్యం గురువారం తెలిపారు. టెలాండ్ ప్రాజెక్టు రిజర్వాయర్ 14 క్రస్ట్ గేట్లు 3 మీటర్లు మీటర్లు ఎత్తు ఎత్తి 2.12,618 క్యూసెక్కుల వరదనీటిని దిగువనున్న పులిచింతల ప్రాజెక్టుకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. నీటి మట్టం ప్రాజెక్టు 75.50 మీటర్లకు గాను 74.34 మీటర్లకు నీరు చేరుకుందన్నారు. రిజర్వాయర్‌లో గరిష్ట నీటి సామర్థ్యం 7.080 టీఎంసీలకు గాను ప్రస్తుతం 6.304 టీఎంసీలు నీరు నిల్వ ఉందన్నారు. టీఆర్సీ లెవల్ 60.09 మీటర్లకు చేరుకుందన్నారు. ఎగువ నున్న నాగార్జునసాగర్ నుంచి 2,26,015 క్యూసెక్కుల వరద నీరు ఇక్కడ ప్రాజెక్టుకు చేరుకుంటుందన్నారు. ప్రస్తుతం విద్యుత్ ప్రాజెక్టులోని రెండు యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసినట్లు వెల్లడించారు. నాగార్జునసాగర్ నుంచి వచ్చే వరదను బట్టి దిగువనున్న పులిచింతలకు నీటిని విడుదల చేస్తామన్నారు.

కృత్తివెన్ను ఎస్ఐకు డీజీపీ సత్కారం

విశాలాంధ్ర-కృతివెన్ను : కృత్తి వెన్ను ఎస్ఐగా పనిచేస్తున్న పైడి బాబును రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ప్రశంసా పత్రంతో సత్కరిం చారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర డిజిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐకు ఈ సత్కారం చేశారు. ఎస్ఐ, స్థానిక కానిస్టేబుల్ సత్యనారాయణకు కూడా డిజిపి విధుల్లో పనితనం చూపించినందుకు ప్రశంసా పత్రం అందించారు. ఇటీవల ఓఎన్జీసీ పైప్ లైన్ నిర్మాణ విధులలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు సత్కారం చేసినట్లు తెలిపారు.

సీపీఐ గుంటూరు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో యూనియన్ కమిటీ, ముఖ్య కార్యకర్తల సమావేశం కోటి వీరాంజనేయులు అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కోట మాల్యాద్రి మాట్లాడుతూ 17వ తేదిన బీఆర్ స్టేడియం నుంచి ప్రదర్శన అనంతరం మల్లయ్య లింగంభవన్ పక్కన ఉన్న విజయ థియేటర్ స్థలంలో బహిరంగ సభ -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

నేటి నుంచి ఎన్టీఆర్ జిల్లా మహాసభలు

కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్నీడి యలమందరావు, విజయవాడ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టిరాయప్ప తదితరులు పాల్గొంటున్నారు. స్థానిక సీపీఐ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, కనకపుడి బాబురావు, మేటికల శ్రీనివాసరావు, భోగ్యం నాగులు, షేక్ కరీం, మహ్మద్ అసదుల్లా, కరిసే మధు, నీలకంఠం శివప్రసాద్ వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

2వ తేదీన ప్రతినిధులసభ విజయవాడ రోడ్డులోని జేఆర్‌సీ కాలేజీ పక్కన ఉన్న ఎస్‌ఎల్‌ఎస్ ఫంక్షన్‌హాల్‌లో జరుగుతుంది. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నారు.

నిలకడగా వరద

చేశామని.. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండేలా ఆదేశాలిచ్చామన్నారు. గురువారం సాయంత్రం నాటికి వరద ఉధృతి 3 లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశమున్నందున కృష్ణానది పరీవాహక ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, కాలువలు వంటివి దాటే ప్రయత్నం చేయొద్దని.. చేపల వేటకు వెళ్లడం, పశువులు, గొర్రెలు, మేకలు వంటివాటిని వదలడం చేయొద్దని సూచించారు. నది వైపు వెళ్లకుండా పిల్లలను కూడా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. వరదకు సంబంధించి ప్రజల నుంచి సమస్యలను తెలుసుకునేందుకు, ఆ సమస్యల పరిష్కారానికి తక్షణం స్పందించి, క్షేత్రస్థాయిలో సమన్వయ శాఖల బృందాలను అప్రమత్తం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో 9154970454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని.. ఇది 24 గంటలూ పనిచేస్తుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు. వరద పరిస్థితిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అయితే జాగ్రత్తగా ఉండాలని, అధికారులు, సిబ్బంది చేసిన సూచనలను పాటించాలని సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ వెంట విజయవాడ ఆర్‌డీఓ కావూరి చైతన్య, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

సీపీఐ గుంటూరు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

జరుగుతాయని బహిరంగ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల జయకుమార్ తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొంటారన్నారు. 18వ తేదీ ప్రతినిధుల సభ మల్లయ్యలింగంభవన్‌లో జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన ఆకిటి అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల అంజిబాబులను సన్మానించారు. అనంతరం అరుణ్ కుమార్, అంజిబాబులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అండగా సీపీఐ ఉంటుందని, అన్నివేళలా మీ పోరాటాలలో పాల్గొంటామని, అవసరమైన సందర్భాలలో ప్రత్యక్షంగా పాల్గొంటామన్నారు. మున్సిపల్ కార్మికుల ప్రతి సమస్య పరిష్కారానికి ఏఐటీయూసీ, సీపీఐ ఈ నగరంలో ప్రత్యక్షంగా పాల్గొని పరిష్కారానికి కృషి చేస్తున్నాయని అన్నారు. రాబోయే కాలంలో కూడా మీకు తోడుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగమ్మ, కోటేశ్వరరావు, బాలయ్య, సద్గుణ రావు, రాజా, ఆదినారాయణ, బసవమ్మ, లక్ష్మి, బుజ్జి, మేరీ, శ్రీను, డేవిడ్, దానియేలు, వీరయ్య, బాలు నాయక్, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుడు ఆదాముకు సతీవియోగం

జల్లి విల్సన్, జి.కోటేశ్వరరావు నివాళి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సీపీఐ సీనియర్ నాయకులు దూపాటి ఆదాము భార్య దూపాటి మేరిమ్మ (61) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మొగల్‌రాజ్‌పురం నవోదయకాలనీలోని వారి ఇంటి వద్ద మేరిమ్మ మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆదాముకు ప్రగాఢ సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, నగర కార్యదర్శివర్గ సభ్యులు అప్పురబోతు రాము, నగర కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనందరావు, మహిళా నాయకులు బి.శాంత, డివిజన్ పార్టీ నాయకులు ఎస్.వీరాంజనేయరాజు నివాళులర్పించారు.

ఉమాదేవి న్యాయ సేవలు శ్లాఘనీయం

సన్మాన సభలో ఏకే భాషా

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ ఏసీబీ కోర్టు, పలు కోర్టులలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పనిచేసిన ఉమాదేవి న్యాయ సేవలు శ్లాఘనీయమనీ ది బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏకే భాషా కొనియాడారు. ఉమా దేవి పదవీ విరమణ సందర్భంగా గురువారం ది బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏకే భాషా ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఉమాదేవి ఏసీబీ కోర్టు తో పాటు వివిధ కోర్టులలో ఎంతో నిజాయితీగా పనిచేశారు. కక్షిదారులు న్యాయవాదుల పట్ల అపార గౌరవంతో సమన్యాయం అందించిన ఘనత దక్కుతుందన్నారు. ఆమెకు సన్మానించు కోవటం తమ బీబీఏ అదృష్టం అని, సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి చెప్పినట్లు న్యాయవాదులకు కచ్చిదారులకు కోర్టుపట్ల గౌరవంగా వృత్తి చేయడమే న్యాయమూర్తులు ధర్మం అని చెప్పిన విధంగా పనిచేశారని శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ బి బి ఏ మాజీ అధ్యక్షులు చలసాని అజయ్ కుమార్ గారు ఉమాదేవి మాట్లాడుతూ న్యాయస్థానానికి గౌరవం కల్పిస్తూ ఉమాదేవి ఎన్నో సేవలను అందించారని ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ న్యాయవాదులందరూ పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి బి బి ఏ జనరల్ సెక్రెటరీ కెవి రంగారావు, గవర్నింగ్ బాడీ మరియు సీనియర్ న్యాయవాదులైన ఏఎస్ఎస్ రాంప్రసాద్, ఎన్ దుర్గాప్రసాద్, ఝాన్సీ, సత్యనారాయణ , కన్నయ్య , జిల్లా వ్యాప్తంగా పనిచేయుచున్న ప్రభుత్వ న్యాయవాదులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల జీవన రాజధాని విజయవాడ

సెంట్రల్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ అతీరా ఎస్.కుమార్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రభుత్వ ఉద్యోగుల విశ్రాంత జీవితం అధికంగా విజయవాడలోనే ముడిపడి వుంటుందంటూ సెంట్రల్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ అతీరా ఎస్.కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆటోనగర్ లోని ఒక ఫంక్షన్ హాలులో జరిగిన జీఎస్టీ సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ సభ జరిగింది. ఈ సందర్భంగా అతీరా ఎస్.కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగ జీవితంలో ఎన్ని ప్రాంతాలు మారినా, చివరకు విశ్రాంత ఉద్యోగిగా విజయవాడలోనే అధికంగా స్థిరపడుతున్నారన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల నివాస కేంద్రంగా విజయవాడ మారిందన్నారు. సూపరింటెండెంట్ శ్రీనివాసరావు తన ఉద్యోగ జీవితంలో శాఖ అభివృద్ధికి అమూల్యమైన సేవలు అందించారని కొనియాడారు. సూపరింటెండెంట్ శ్రీనివాసరావు.. శాఖలో తన అనుభవాలు వెల్లడించారు.అనంతరం శ్రీనివాసరావును అధికారులు, ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల వారు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎం.నాగరాజు, గద్దె తిలక్, టి.వివేకానంద, సూర్యదేవర రమేష్ బాబు, రాజేశ్వరరావు, పి.వి.సత్యనారాయణ, ఎన్.ఎస్ నరేష్ బాబు, నవీన్ రాజు, ఆర్.పి.పి.కుమార్, శ్రీలక్ష్మి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

విశాలాంధ్ర-కంకిపాడు : మండలంలోని ఉప్పులూరు గ్రామంలో వామపక్షాల ఆధ్వర్యంలో గురువారం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వలన కలిగే నష్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ, కరపత్రాలను వామపక్ష నాయకులు పంపిణీ చేశారు. ట్రూ అఫ్ చార్జీలు జనం నుంచి వసూలు చేయడం అన్యాయమని, 2022-23, 2023-24లో వాడుకున్న కరెంటు బిల్లులు కట్టినా మళ్లీ అధనంగా రూ.15,450లు కోట్లు సర్దుబాటు చార్జీలను కూటమి ప్రభుత్వం మోపిందన్నారు. వీటన్నింటిని వ్యతిరేకించాలని ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోతురాజు నాగేశ్వరరావు, సీహెచ్ రెడ్డయ్య, మంచాల చంటి, వీ రమేష్, పీ రంగారావు, నరేష్ పాల్గొన్నారు.

రైలులో గంజాయి తరలిస్తున్న మహిళల అరెస్ట్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి వారి నుండి 30 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ప్రభుత్వ రైల్వే ఇన్‌స్పెక్టర్ (జి.ఆర్.పి) జెవి.రమణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం రోజువార తనిఖీల్లో భాగంగా జిఆర్‌పి,ఆర్‌పిఎఫ్ సిబ్బంది గురువారం ఉదయం తనిఖీలు చేస్తుండగా అదే సమయంలో భువనేశ్వర్ నుండి ముంబై వెళ్ళు ఎల్‌టిటి ఎక్స్‌ప్రెస్ రావటంతో తమ సిబ్బంది రైల్లో బి-4 కోచ్‌లో 41,44 బెర్త్‌లు కింద నాలుగు బ్యాగ్స్ అనుమానస్పదంగా ఉండటం దాని నుండి గంజాయి వాసన వస్తుండటంతో వాటని తనిఖీలు చేయగా 15 బెండల్స్ ద్వారా 30 కిలోల గంజాయి లభించిందన్నారు. ఆ బెర్త్‌లలో ప్రయాణిస్తున్న ముంబై కి చెందిన జయ అలీముల్ల సర్దార్ (అందురూలు) లక్ష్మీ శంకర్ నాటేకర్ అనే ఇద్దరు విజయనగరం రెశీల ప్రాంతాల్లో గంజాయి కొనుగోలు చేసి ముంబైల్లో అధిక ధరలకు విక్రయించటానికి తీసుకువెళ్తున్నట్లు విచారణలో తెలిపారన్నారు. నిందులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఆర్‌పిఎఫ్ సిఐ ఫతే అలీ బెగ్, ఎస్ఐ మకట్లాల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ పరీక్ష - హాల్ టికెట్లు

హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకొనే విధానం: https://cse.ap.gov.in/aidedhallticket వెబ్ సైట్ నందు డౌన్లోడ్ చేసుకొనవలెను. హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ అవ్వని వారు బిషప్ అజరయ్య స్కూల్ విజయవాడ నందు **02-08-2025, సాయంత్రం 5గంటల** వరకు ఇవ్వబడును.

పరీక్ష తేదీ: 03-08-2025, ఆదివారం
సమయం : ఉ.11:00 ల నుండి మ.12:30 ల వరకు.
Exam సెంటర్: AKTP MC High School, SN Puram, Vijayawada
గమనిక: పరీక్షకు అరగంట ముందు మీరు పరీక్ష ప్రాంగణంలో ఉండవలెను

కరస్పాండెంట్
బిషప్ అజరయ్య హైస్కూల్
9959148236

జర్నలిస్టు సంఘ నేత రాఘవయ్య మృతి

ఏపీయూడబ్ల్యూజే నేతల నివాళి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ విజయవాడ అర్బన్ యూనిట్ మాజీ కార్యదర్శి నందూరి వీర రాఘవయ్య (80) బుధవారం రాత్రి మృతి చెందారు. ఆయన సతీమణి 2016లో మృతి చెందగా, వీరికి కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. వృత్తిరీత్యా వీర రాఘవయ్య విశాలాంధ్రలో ప్రూఫ్ రీడర్‌గా సుదీర్ఘ కాలం సేవలందించారు. విశాలాంధ్ర ఎంప్లాయిస్ యూనియన్ వ్యవస్థాపకులు. 1982-84 లో ఆయన విజయవాడ అర్బన్ యూనిట్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్‌కు కార్యదర్శిగా పని చేసి, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ ఆయన బుధవారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణ వార్త తెలియగానే ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా రవి, మాజీ అధ్యక్షుడు షేక్ బాబు, సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

మొవ్వ మాజీ సర్పంచ్ 'సంకుల' మృతి

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ సంకుల కోటేశ్వర రావు (78) అస్వస్థతతో గురువారం మొవ్వ అంబేద్కర్‌నగర్‌లోని స్వగృహంలో మృతిచెందారు. ప్రభుత్వం పంచాయతీలలో రిజర్వేషన్ ప్రారంభించిన సమయంలో తొలిసారిగా ఎస్సీ సర్పంచ్‌గా 1988 మార్చి 31 నుంచి 1995 అక్టోబర్ 20వ తారీకు వరకు 7 సంవత్సరాల ఆరు నెలలకు పైగా సర్పంచ్ గా కొనసాగి గ్రామాభివృద్దికి పాటుపడ్డారు. కమ్యూనిస్టు నేతైనకోటేశ్వర రావు నీతి నిజాయితీలకు నిలువుటద్దమని నిడుమోలు మాజీ ఎమ్మెల్యే పాటూరు రామయ్య శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా, మాజీ ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన, గ్రామస్తులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు, మనుమలు మనమరాళ్ళున్నారు. కోటేశ్వరరావు అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఉప్పలపాటి రామచంద్రరాజు వర్ధంతి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కమ్యూనిస్టు నేత ఉప్పలపాటి రామచంద్రరాజు 22వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. విజయవాడ 48వ డివిజన్‌శాఖ ఆధ్వర్యంలో చిట్టినగర్ టన్నెల్‌రోడ్డులో ఉప్పలపాటి రామచంద్రరాజు కార్యాలయంలో వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మాజీ కార్పొరేటర్ డీవీ.రమణబాబు, డివిజన్ కార్యదర్శి కరోతి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి బెవర శ్రీను, సీనియర్ నాయకులు శింగంశెట్టి వెంకటరమణ, కమిటీ సభ్యులు తొత్తడి స్వామి నాయుడు, బీ.వెంకటరావులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

కమ్యూనిస్టు సైనికుడు రాఘవయ్య మృతి

విశాలాంధ్ర-విజయవాడ: నిబద్ధత గల కమ్యూనిస్టు సైనికుడు నందూరి వీర రాఘవయ్య (80) మృతి చెందారు. తన భార్య 2016లో చనిపోయారు, వీరికి కుమార్తె ఇద్దరు కుమా రులు ఉన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం విజయవాడ నగరంలోని పడవలరేవులో ఆయన నివాసంలో తుది శ్వాస విడిచారు. మరణవార్త తెలియగానే సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు రాఘవయ్య పార్థివదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. వృత్తి రీత్యా వీర రాఘవయ్య విశాలాంధ్రలో ప్రూఫ్ రీడర్‌గా అనేక సంవత్సరాలు సేవలందించారు. విజయవాడ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. పార్టీ పట్ల ఎంతో అంకితభావంతో 1971 నుండి పార్టీ సభ్యులుగా ఉన్నారు. పార్టీ విస్తరణకు గుణదల ప్రాంతంలో పనిచేశారు. పాత 4వ డివిజన్ పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాలకు చురుకుగా పాల్గొనేవారు. నివాళులర్పించిన వారిలో నగర పార్టీ సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనందరావు, స్థానిక పార్టీ కార్యదర్శి ఎస్కే ఆలీ, కొండేటి శ్రీనివాసరావు, నగర మహిళా సమాఖ్య అధ్యక్షులు ఓర్సు భారతి, సిహెచ్ అనిత, కె.శైలజ, ఐతా ఆంజనేయులు ఉన్నారు. గురువారం ఆయన ఇంటి వద్ద నుండి అంతిమయాత్ర జరిగింది.

పారిశుద్ధ్య నిర్వహణలో లోపం సహించేదిలేదు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపం ఉన్నా సహించేదిలేదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. కమిషనర్ నగర పర్యటనలో భాగంగా కృష్ణలంక, సామిల్ రోడ్డు, పోస్టాఫీస్ రోడ్డు, వెంకటరెడ్డి స్కూల్ రోడ్డు, కృష్ణలంక సర్వీస్ రోడ్డులో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కృష్ణలంకలో పారిశుద్ధ్య నిర్వహణ చేస్తున్న కార్మికులతో మాట్లాడి వారికి పనిముట్లు సరైనవి, ఉన్నాయా లేవా, తోపుడు బళ్ళు సరిపడ ఉన్నాయా లేవా, వ్యర్ధ సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, ప్రతిరోజు రోడ్లు పరిశుభ్రపరుస్తున్నారా లేదా, డ్రెయిన్లలో వ్యర్ధాలు తొలగిస్తున్నారా లేదా వంటి విషయాలపై ఆరా తీశారు. ఈ పర్యటనలో పలువురు వీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్పోర్ట్స్ విభాగంలో కోచ్‌లను నియమించండి

నగరంలోని ఇండోర్ స్టేడియంలు, స్విమ్మింగ్ పూల్స్, జిమ్‌లలో నగరపాలక సంస్థ చేత నియమితులైన కోచ్‌లనే ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని స్పోర్ట్స్ విభాగంలో ఇద్దరు బ్యాడ్మింటన్ కోచులు, ముగ్గురు లైఫ్ గార్డ్‌లు, ఒక జిమ్ కోచ్ అవసరమైనందున అర్హతగల నిరుద్యోగుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాడ్మింటన్ కోచ్‌లు, లైఫ్ గార్డులు, జిమ్ కోచ్‌లను తాత్కాలిక పద్ధతిపై నియమించాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు అన్ని వివరాలతో కూడిన బయోడేటాను తగు సర్టిఫికెట్లతో జతపరచి బందర్ రోడ్డులోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం, స్పోర్ట్స్ విభాగంలో ఈనెల 12వ తేదీ సాయంత్రం 5గంటలలోపు వ్యక్తిగతంగా అందచేయాలని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

రెండవ రోజు కార్మికుల నిరసనకు దిగివచ్చిన అధికారులు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్ల ఆవేదనను అధికారులు పట్టించుకున్నారు. ఏఐటీ యూసీ ఆధ్వర్యంలో రెండవ రోజు కార్మికులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం సుమారు 11 గంటల సమయంలో అధికారులు స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 8వ తేదీన అధికారులు చెప్పినట్లుగా కార్మికులకు బకాయి పడిన 2 నెలల జీతాలు, 4 నెలల పిఎఫ్ కట్టించాలని లేని పక్షంలో సమ్మె నోటీస్ అందజేసి కార్మికులు సమ్మెకు దిగుతారని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు లింగం ఫిలిప్ మాట్లాడుతూ ఫస్ట్ ఆబ్జెక్ట్ కాంట్రాక్టర్ శానిటేషన్ వర్కర్లకు రావాల్సిన పిఎఫ్, ఈఎస్ఐలు నాలుగేళ్లుగా జమచేయడం లేదని, 3 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. మచిలీపట్నం ఫస్ట్ ఆబ్జెక్ట్ కాంట్రాక్టర్ సూపర్‌వైజర్ కార్మికులను బెదిరించి జీతాలు అడిగినా, పిఎఫ్‌లు అడిగినా వారిని ఉద్యోగంలో నుండి తీసేసి కొత్త వారిని పెట్టి చేయించుకుంటామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఏఐటీయూసీ మచిలీపట్నం కార్యదర్శి ఒంటిపులి లక్ష్మణరావు మాట్లాడుతూ నాలుగైదు నెలలుగా సూపర్‌వైజర్ శానిటేషన్ వర్కర్స్‌పై స్వారీ చేస్తున్నాడని, సూపర్‌వైజర్ మొండి వైఖరికి నిరసనగా గురువారం 2వ రోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శానిటేషన్ వర్కర్స్ అందరూ పనిని నిలిపివేసి శాంతి యుతంగా నిరసన చేపట్టారని అన్నారు. మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డి.ఆశాలత, ఆర్ఎంఓ నిరంజన్ కార్మికుల వద్దకు వచ్చి తమ డిమాండ్లను అంగీకరిస్తూ చర్చలు జరిపారు. అనంతరం కార్మికుల నాయకులు అందరు కలిసి అధికారుల సమక్షంలో చర్చల అనంతరం సమ్మెను విరమించుకున్నారు. కార్మికులకు పని చేసేటప్పుడు వారికి కావలసిన సామగ్రి, ఊడ్చేందుకు చీపుర్లు, ఫినాయిల్, యాసిడ్, చేతులకు గ్లౌజులు, మాస్కులు, తడి,పొడి చెత్తను వేరు చేసేందుకు బుట్టలు, చెత్తను తరలించేందుకు లాగుడు బళ్లు, వంటివి లేవని, అధికారులు వాటిని కూడా త్వరితగతిన కార్మికులకు అందజేయాలని కోరారు. అనంతరం ఎన్జీఓ నాయకులు బోయిన రాంబాబు కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ కార్మిక యూనియన్ అధ్యక్షులు జి. ప్రసాద్, కార్యదర్శి ఫణి, ఫణీంద్ర, జోసెఫ్, జన్ను లక్ష్మీ, ధనలక్ష్మీ, కమల, దుర్గ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై విద్యుత్ శాఖ మంత్రి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ 50వడివిజన్లో ప్రజల సంతకాల సేకరణ కార్యక్రమం గొల్లపాలెం గట్టు సాయిబాబా గుడి సెంటర్లో జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జర్ పెంచనన్న హామీని అమలు చేయకుండా మోడీ ఆదేశాలను దోపిడీ లాభాల కోసం జగన్మోహన్ రెడ్డి బాటలోనే నేటి టిడిపి కూటమి ప్రభుత్వం ప్రయాణిస్తుందని ట్రూ అప్ సర్దుబాటు చార్జీలు పేరుతో ప్రజల కష్టాన్ని దోచుకుంటున్నాయని అన్నారు. సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు పగలగొట్టమన్న కూటమి ప్రభుత్వం నేడు అదే స్మార్ట్ మీటర్ ని బిగుస్తుంది అని తెలిపారు. ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఆగస్టు 5వ తేదీ జరుగుతున్న ఆందోళన పోరాటంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలనివక్తలు విజ్ఞప్తి చేశారు. సిపియం నగర కమిటీ సభ్యులు పి.రాజు, సిపిఎం, సిపిఐ నాయకులు 50వ డివిజన్ కార్యదర్శి మోకా దుర్గారావు, వి.శ్రీను, యం.రాము, పి.అప్పారావు, బల్ల నరసింహరాజు, ఆర్ దేవుడమ్మ, కొక్కిలిగడ్డ సత్యనారాయణ, సయ్యద్ అకిమ్, పీత శేఖర్, నడకుదుటి సూర్యనారాయణ, పీత కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-ఎ.కొండూరు : గోపాలపురంలోని సాయినందన కన్వెన్షన్ హాలులో ఈనెల 2వ తేదీ నిర్వహించే కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖలు విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశానుసారం నిర్వహిస్తారని తిరువూరు ఆర్డిఓ కే మాధురి గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంపై వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో ఆమె తిరువూరు డివిజన్ కార్యాలయంలో రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సూర్య తేజ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.సింధూర పాల్గొన్నారు.

సెప్టెంబరు 7న బిల్డింగ్ వర్కర్స్ విజయవాడ నగర మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ : విజయవాడ నగర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం నగర మహాసభలు సెప్టెంబర్ 7వ తేదీన నిర్వహిస్తున్నామని నగర ప్రధాన కార్యదర్శి పల్లా సూర్యారావు తెలిపారు. హనుమాన్ పేటలోని దాసరిభవన్‌లో జరిగిన నగర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సమావేశానికి నగర అధ్యక్షులు పసుపులేటి కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.వెంకట సుబ్బయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరాయంగా కృషి చేస్తున్నదని అందు ఫలితమే సంక్షేమ బోర్డు చైర్మన్ ను మరియు సలహా మండలి బోర్డు చైర్మన్ లను రాష్ట్రప్రభుత్వం నియమించిందని ఇటీవల కాలంలో పెండింగ్ క్లైములకు రూ.1.10 కోట్లు కేటాయించారని ప్రస్తుతం తిరిగి గుర్తింపు కార్డు ఇచ్చే ప్రక్రియ మొదలైందని క్లైములు కూడా తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో విజయవాడ నగరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర మహాసభలు జరుగుతున్న సందర్భంగా పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించాలని తద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని సంక్షేమ బోర్డును తిరిగి సాధించుకొని కార్మికులకు న్యాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పల్లా సూర్యారావు మాట్లాడుతూ నగర మహాసభకు అధిక సంఖ్యలో ప్రతినిధులను సమీకరించి అధికారులను చైర్మన్లను మన ఏఐటీయుసి నాయకులను అందరిని ఆహ్వానించి మహాసభలు నిర్వహిస్తామని అందుకు తగ్గట్టు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలే సాంబశివరావు మాట్లాడుతూ నేడు పాలకులు, కార్మికులకు నష్టం కలగజేసే రీతిలో పరిపాలన సాగిస్తున్నారని కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికులకు పనులు లేకుండా చేస్తున్నారని గతంలో భవన నిర్మాణ కార్మికులకు తీవ్రమైన ఇబ్బందులు వచ్చాయని వాటన్నిటిని అధిగమించడానికి పోరాటాలే శరణ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర భవననిర్మాణ నాయకులు చీర్ల రామస్వామి, చల్ల వెంకటరమణ, ఆర్ ప్రభుదాస్, జగ్గుపల్లి శ్రీను, బేవర, శ్రీనివాస్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు తగ్గించాలి

విశాలాంధ్ర, కూచిపూడి : స్మార్ట్ మీటర్ల బిగింపు, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మొవ్వ మండలం కూచిపూడి సెంటర్లో సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఆగస్టు 5వ తేదీన మండల కేంద్రాల్లో జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, కూచిపూడి కార్యదర్శి కొండానాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు సెంటర్లో తిరిగి సంతకాల సేకరించారు.

న్యాయ సేవలు ప్రచారం

విశాలాంధ్ర-తిరువూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యాయ సేవల ప్రచారంలో భాగంగా, న్యాయ సేవల శిబిరాన్ని నల్లా కొత్త మాడ్యూల్ మేరకు 02 తారీకు న ఎ.కొండూరు మండలంలోని గోపాలపురం గ్రామం లోని కళ్యాణమండపం లో నిర్వహించనుంది. ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్, జిల్లా ఆదేశాల మేరకు, కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతానికి సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయాన్ని చర్చించేందుకు గురువారం తిరువూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసులో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యాయ శిబిరం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లపై సమీక్షించారు వివిధ శాఖల అధికారులు హాజరై వారి శాఖల ప్రభుత్వ పథకాలు వాటి అమలు విషయాలపై ప్రజలు కు అవగాహన కల్పించాలని తెలిపారు.

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం

విశాలాంధ్ర-ఏ కొండూరు : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహ జమని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు భరత పీక్లానాయక్ టిడిపి సీనియర్ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి అన్నారు. ఏ కొండూరు మండలం చీమలపాడు కోపరేటివ్ సొసైటీలో 42 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలంగా తన సేవలందించిన ఎండి ఇస్మాయిల్ గురువారం పదవీ విరమణ చేశారని ఆయన అన్నారు ఆయన సొసైటీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇస్మాయిల్ ను సాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యకమంలో చీఫ్ మేనేజర్ చంద్రశేఖర్ ఆజాద్ మల్లాది యే సోబు సీతఃట కుటుంబరావు కొండలరావు నాయకులు న్యాయంపల్లి రామకృష్ణ మోర్ల తిరుపతిరావు బెజవాడ శంకర్ రాంప్రసాద్ రెడ్డి సాంబశివరావు కే సుబ్బారావు జే.స్టాలిన్ జే.కిషోర్ బి గోపిరాజు వైసీపీ నాయకులు గుర్రాల వెంకట్రావు మోర్ల సాంబశివరావు షేక్ షాజహాన్ పాల్గొన్నారు.

జెండా పునఃనిర్మాణ పనులు పరిశీలించిన హసీమ్ బేగ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మచిలీపట్నం ఇంగ్లీష్ పాలెంలో ఎంతో పేరున్న ఫైజానె గౌసే ఆజం దస్తగిరి జెండా పున నిర్మాణం జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు మచిలీపట్నం నగరపాలక సంస్థ 15 డివిజన్ టి.డి.పి ఇంచార్జ్ డాక్టర్ హసీమ్ బేగ్ అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. జెండా కమిటీ సభ్యులతో కలిసి ఆయన గురువారం పనులను పరిశీలించారు. బందరులో దశాబ్దాలుగా ఎంతో పేరున్న ఫైజానె గౌసే ఆజం దస్తగిరి జెండాను తిరిగి నిర్మాణం చేపట్టినట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెండా కమిటీ అధ్యక్షులు ఎండీ అమీన్, ట్రెజరర్ సయ్యద్ ఇమామ్(వల్లు), పలువురు స్థానిక టీడీపీ నాయకులు, తెలుగు యువత నాయకులు, పార్టీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మత్తు పదార్థాల దుర్వినియోగంపై విస్తృత అవగాహన

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల దుర్వినియోగంపై పాఠశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లకు విస్తృత అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా స్థానిక యనమలకుదురు జెడ్పీహెచ్ స్కూల్ విద్యార్థులకు, విజయవాడ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో ఆటో డ్రైవర్లకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నీతోడు మానసిక వికాసకేంద్రం జాకబ్ రాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాలతో జీవితం దుర్భరమని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. ఈ కేంద్రాన్ని సంప్రదించాలనుకునేవారు 9490492020లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరావు, నీతోడు మానసిక వికాసకేంద్రం జోనల్ కో-ఆర్డినేటర్ జ్యోతి చంద్రిక, జీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ రమణ, ఎన్టీఆర్ జిల్లా ఈగల్ టీం ఎస్ఐ వీరాంజనేయులు, స్కూల్ హెచ్ఎం శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తం : సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ:- భారీ వర్షాలతో కృష్ణా నదికి ఎగువ నుండి భారీగా నీరు వస్తుందని, నదీ పరివాహక ప్రాంతాలు రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం ఓ ప్రకటన ద్వారా ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నదీ పరివాహక తీరప్రాంత గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

2న విస్సన్నపేటలో ఆలయాల ప్రారంభోత్సవం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో ఆగస్టు 2వ తేదీ నుంచి 4వ తేదీ వరకు గణపతి, కుమారస్వామి, నాగేంద్ర స్వామి, అంకమ్మతల్లి దేవాలయాల ప్రారంభోత్సవాలు ప్రారంభం కానున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

రైతులను వేధిస్తున్న ఎరువుల కొరత

విశాలాంధ్ర -పమిడిముక్కల: ఖరీఫ్ సీజన్లో కూటమి ప్రభుత్వం ఎరువుల కొరత సృష్టించి రైతులను ఇబ్బందులు పాలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ స్థానిక తహశీల్దార్ నవీన్ కుమార్‌కి గురువారం వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు కావాల్సిన యూరియా, కాంప్లెక్స్ ఎరువుల అందించటంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, సొసైటీలలో కూటమి పెద్దలు చెప్పిన వారికే అధిక మొత్తంలో ఎరువుల దక్కుతున్నాయని కౌలు రైతులు సన్న చిన్న కారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి : బోడేపూడి తేజ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : వృద్ధులను ఆదుకోవడం,సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి అని ప్రాఫిట్ షా కంపెని అధినేత,మేనేజింగ్ డైరెక్టర్ బోడేపూడి తేజ పిలుపు నిచ్చారు.ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ డైరెక్టర్ బి. ఎస్.కోటేశ్వరరావు జన్మదినోత్సవ సందర్భంగా గురువారం ప్రాఫిట్ షా కంపెని ఆధ్వర్యంలో సింగ్ నగర్ వాంబే కాలనీ లోగల అమ్మ ప్రేమ ఆదరణ సేవా సంస్థ ఆశ్రమంలోని వృద్ధులకు చేయూతనిస్తూ వారికి కావలసిన నిత్యవసర సరుకులు,ఆహారం, పండ్లను స్వయంగా అందజేశారు. ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ జిల్లా వైస్ సెక్రెటరీడాక్టర్ వెలగా జోషి, రెడ్ క్రాస్ జిల్లా కమిటీ సభ్యులు చిట్టి బాబు హాజరయ్యారు. కోటేశ్వరరావు అనాధ బాలల, వీధి బాలల రక్షణకుఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ ద్వారా ఎంతో కృషి చేశారని, చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాఫిట్ షా కంపెనీ సంస్థ సీనియర్ సిబ్బంది ఎస్ సతీష్,రాంబాబు, భాస్కర రావు, రాజేష్, శ్రీధర్,సురేష్ ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కోఆర్డినేటర్ ఆరవ.రమేష్ బర్డ్స్ సంస్థ సెక్రెటరీ కోటే. ప్రకాష్ కుమార్, పాల్గొన్నారు.

ఎంపిఏలో నూరు శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్దేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠంలో 2023-25 విద్యా సంవత్సరం ఎంపిఏలో 17 మంది విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధాన ఆచార్యులు డాక్టర్ ఎం శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఎంపిఏ నాలుగవ సెమిస్టర్ లో ఉత్తీర్ణులైన విద్యార్థులు సాధించిన గ్రేడులవివరాలు చేరుకున్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా రవి బాల కృష్ణ, తరగతి అధ్యాపకులుగానున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు, టీచింగ్ అసిస్టెంట్ డాక్టర్ దుర్గాభవాని (సంగీతం), పసుమర్తి హరినాథ శాస్త్రి (మృదంగం), గ్రంథాలయ పాలకులు ఏలేశ్వరపు వెంకటేశ్వర ఫణి కుమార్ తదితరులు అభినందించారు.

విత్తనోత్పత్తి మెళకువలపై శిక్షణ

విశాలాంధ్ర-ఘంటసాల : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ప్రాంగణము నందు వరిలో నాణ్యమైన విత్తన ఉత్పత్తి పై నైపుణ్యత శిక్షణ కార్యక్రమం భాగంగా 4 వ రోజు గురువారం కెవికె లో నిర్వహించారు. కెవికె సమన్వయకర్త డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ నాణ్యమైన వరి విత్తన ఉత్పత్తి భాగం లో విత్తనోత్పత్తి లో మెళకువలు, నాణ్యమైన విత్తనాల వలన మంచి వ్యాపారవేత్తలు గా తయారు అవ్వొచ్చు అని గ్రామీణ యువతకు మెళకువలు నేర్పించారు . సమగ్ర కలుపు యాజమాన్యం పై శిక్షణ తరగతులు సస్య పోషణ శాస్త్రవేత్త డా.యం.వెంకట లక్ష్మీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ యువత పాల్గొన్నారు.

గంజాయి పై అవగాహన

విశాలాంధ్ర-తిరువూరు: గంజాయి పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం పోలీస్ శాఖ వారు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు గంజాయి మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవాడ పోలీస్ కమిషనర్ ఆదేశాల ప్రకారం సిబ్బందితో కలిసి సెయింట్ ఆన్స్ స్కూల్ లో విద్యార్థులకు చట్టాలు పై అవగాహనా కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పిల్లలతో మాట్లాడుతూ చిన్న పిల్లపై నేరాలు డ్రగ్స్ గంజాయి సైబర్ నేరాలు మరియు ట్రాఫిక్ గురించి డైల్ 112 డైల్ 1930 గురించి చెప్పడం జరిగింది.దీనిలో సిబ్బంది స్కూల్ యాజమాన్య ము. టీచర్స్ పాల్గొన్నారు.

అవినీతి, అక్రమాలపై కౌన్సిలర్ల నిలదీత

విశాలాంధ్ర-తెనాలి : పురపాలక సంఘంలో అనేక అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని దీనిపై సాక్షి దినపత్రికలో కథనాలు వస్తున్నాయి, కాని సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోకుండా ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారంటూ 25వ వార్డు వైఎస్సార్‌సిపి కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య అధికారులను ప్రశ్నించారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో గురువారం సాధారణ సమావేశం జరిగింది. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. కౌన్సిలర్ రామయ్య పలు సచివాలయాల్లో జరిగిన బదిలీల్లో కొందరు ఉద్యోగులు అవినీతికి పాల్పడ్డారని, దానికి సంబంధించిన ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని, సదరు ఉద్యోగిని ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. కొందరు ఉద్యోగులు విధులకు హాజరుకాక పోయిన వేతనాలు ఎందుకు వేస్తున్నారని, వాటికి సంబంధించిన రికార్డులు తెప్పించాలని డిమాండ్ చేశారు. తెనాలిలో షాపుల పాలన ఎక్కువైందని, దానిని నియంత్రించాలని సూచించారు. అటెండెన్స్ రిజిష్టర్లు తెప్పిస్తామని ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఎం.లక్ష్మీపతి హామీ ఇవ్వడంతో ఆయన శాంతించారు. కౌన్సిలర్లు అడుసుమల్లి వెంకటేశ్వరరావు, ఆవుల కోటయ్య, గుంటూరు కోటేశ్వరరావు వార్డులలో పారిశుద్ధ్య పనులు పడకేసిందని, కనీసం వార్డుకు ముగ్గురు కార్మికులు కూడా పనిచేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. బదిలీ కార్మికుల పేరిట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు దోపిడికి పాల్పడుతున్నారని కార్మికుల నుండి నగదు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వార్డుకు కనీసం ఇద్దరిని కేటాయించాలని కోరారు. 29 కార్మికుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఛైర్‌పర్సన్ రాధిక తెలిపారు. ఎస్సీ వార్డులంటే చిన్నచూపు ఎక్కువగా ఉందని, తమ వార్డుల్లో ఇంత వరకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని వైస్‌ఛైర్మన్ అత్తోట నాగమణి, దాసరి వీరవసంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుర్రిపాలెం రోడ్డులో మురుగు కాల్వలపై నిర్మిస్తున్న షాపులపై పులువురు కౌన్సిలర్లు ప్రశ్నించారు. ఆదర్శంగా ఉండాల్సిన అధికారులే కాల్వలను ఆక్రమిస్తే ఇలా వ్యవహరించడం కరెక్ట్ కాదంటూ ధ్వజమెత్తారు. దీంతో అధికారులు సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. కౌన్సిలర్లు తెలియజేసిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఛైర్‌పర్సన్ రాధిక ఆదేశించి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పీ4లో డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి సంస్థ భాగస్వామ్యం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలికి చెందిన ప్రవాస భారతీయుడు, ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబును ఆయన నివాసంలో ఆత్మీయంగా కలిసి మాట్లాడారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం స్వర్ణాంధ్ర-2047 పేదరిక నిర్మూలన లక్ష్యంతో అమలు చేయనున్న కార్యక్రమమైన పీ4లో భాగస్వామి కావలసిందిగా ఆయనను చంద్రబాబు కోరారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం గురువారం కొలకలూరులో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్‌ను కలిసి ఈ ఏడాది ఆగస్టు 15 అమలుకానున్న పి4 కార్యక్రమంలో తమ తల్లిదండ్రుల పేరుతో స్థాపించిన వి.జి.కె. అండ్ వి.వి.ఎల్. ఫౌండేషన్ భాగస్వామి అవుతుందని వడ్లమూడి తన అంగీకారాన్ని, సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఫౌండేషన్ కోశాధికారి తుమ్మల కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.

మరో గంజాయి ముఠా అరెస్టు

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, కొల్లిపర ప్రాంతాల్లో గంజాయి విక్రయాలు చేస్తున్న 13 మందిని పోలీసులు గురువారం అరెస్టు చేశామని డిఎస్పీ జనార్దనరావు తెలిపారు. రూ.80వేలు విలువైన 5.200 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన చెప్పారు. విశాఖ ఏజెన్సీ నుంచి తెచ్చి ఒక్కొక్క ప్యాకెట్‌ను రూ.500లకు విక్రయిస్తున్నట్లు గుర్తించామని అన్నారు. కార్యక్రమంలో రూరల్ సిఐ ఉమేష్, తెనాలి, కొల్లిపర ఎస్.ఐ.లు పాల్గొన్నారు. డిఎస్పీ వారిని అభినందించారు.

పొన్నూరులో వైకల్య నిర్ధారణ శిబిరం

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని నిడుబ్రోలు జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం సమగ్ర శిక్ష, సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు వైకల్య నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని మండల విద్యాశాఖ అధికారి కె.విజయభాస్కర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 80 మంది చిన్నారులను వారి తల్లిదండ్రులు శిబిరానికి హాజరయ్యారన్నారు. లింకో వైద్య బృందం చిన్నారులను పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉపకరణాలను సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సహిత విద్యా విభాగం సమన్వయకర్త ఎన్.శ్రీనివాసరావు, జడ్పీ పాఠశాల హెచ్ఎం శివలక్ష్మి, ఐఈఆర్టీ ఉపాధ్యాయులు బి.విజయ కుమారి, జి.అనురాధ, సిజె వీర వెంకటేష్, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఉర్దూ భాషకు మంచి భవిష్యత్తు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కొల్లిపర మండలం పిడపర్రు, మున్నంగి, కొల్లిపరలలో గల ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను ఉర్దూ పాఠశాల ఉప తనిఖీ అధికారి ఎండీ ఖాసిం గురువారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్దూ భాషకు మంచి భవిష్యత్తు ఉందని, ఉపాధ్యాయులు ఉర్దూ భాష పట్ల అభిమానం పెంచుకునే విధంగా విద్యను అందించాలని అన్నారు. పిడపర్రులోని ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు షేక్ మొయిన్, కరీమున్నీసా తమ సొంత నిధులతో విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులు అందించుటతోపాటు నోటు పుస్తకాలు అందించడం పట్ల వారిని అభినందించారు. పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం నూరు శాతం అమలయ్యే విధంగా కృషి చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు.

శాస్త్రవేత్తలకు అభినందనలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : నాసా ఇస్రో సింథటిక్ అపర్చర్ రాడార్‌ను జియో సింక్రనస్ లాంచింగ్ వెహికల్(జీఎస్ఎల్‌వీ-ఎఫ్16) రాకెట్ ద్వారా 2.392 కేజీల బరువైన నిసార్ ఉపగ్రహాన్ని శ్రీహరి కోట నుంచి అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రవేశపెట్టిన ఇస్రో నాసా శాస్త్రవేత్తలకు చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థలను పర్యవేక్షించడానికి ఈ ప్రయోగం సహాయపడుతుందన్నారు. వ్యవసాయ క్షేత్రాలను, అగ్ని పర్వతాలను, హిమనీనదాలను పరిశీలించడంలో కూడా సహాయపడుతుందని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: 11 కేవీ లైన్ మెయింటెనెన్స్ కారణంగా శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉద్యోగ నగర్, ఎస్వీఎన్ కాలనీ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, చంద్రమౌళి నగర్‌లో ఉదయం 9 గంటల నుండి 12.30 గంటల వరకు తదితర ఏరియాలో విద్యుత్ ఉండదని గుంటూరు టౌన్ 2 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురవయ్య తెలిపారు.

డెంగీ వ్యాధి నివారణే ధ్యేయం

విశాలాంధ్ర-తెనాలి : డెంగ్యూ వ్యాధి నివారణే మన ధ్యేయమని సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ అన్నారు. జాతీయ డెంగ్యూ ముగింపు మాసోత్స వం పురస్కరించుకొని గురువారం తెనాలి పట్టణంలో పాతప్రభుత్వఆసుపత్రి ప్రాంగణం నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఆర్బో వైరస్ వలన వస్తుందని ఒకరి నుంచి మరొకరికి ఆడ ఏడీస్ దోమ కాటు వలన వ్యాప్తి చెందుతుందని తెలిపారు. ఈ దోమలు మంచినీటిలోనూ వర్షపు నీటిలోనూ తమ గుడ్లను పెట్టి సమ సంతతిని ఉత్పత్తి చేసుకుంటాయని తెలిపారు. ఇంటి లోపల ఇంటి బయట ఉన్న నీటి నిల్వలను వారానికి కనీసం ఒక్కసారైనా శుభ్రం చేసుకోవాలని తెనాలి గ్రామీణ సబ్ యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి తెలి పారు. అందుకు ప్రభుత్వం శుక్రవారం డ్రైడేగా పాటించాల్సిందిగా సూచిం చిందని చెప్పారు. ఆరోగ్య విస్తరణాధికారి అంది బాల చంద్రమౌళి, ఫైలేరియా సీనియర్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ జి.రవికుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు దీపాల శ్రీనివాసరావు, బందారు మల్లేశ్వరరావు, తిరువీధుల శివరామప్రసాద్, షేక్ రషీద్, షేక్ నవీద్, సయ్యద్ కరీముల్లా, దీపాల శ్రీనివాసరావు, అలా వేణుగోపాలరావు, సంకా శరత్ బాబు, మున్నంగి రత్నాకరరావు, షేక్ బాషీద్, హరికృష్ణ, నాగేశ్వరరావు, ధనలక్ష్మి, శిరీష, అరుణ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ హజ్ యాత్ర ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణపై హర్షం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజయవాడను మళ్లీ హజ్ ఎంబార్కేషన్ పాయింట్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, ఇకపై ముస్లిం సోదరులు హజ్ యాత్ర కోసం ఇతర రాష్ట్రాలకు ప్రయాణించాల్సిన అవసరం లేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ ఖలీలుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పునరుద్ధరణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టుదల, కృషి ఫలించిందని అన్నారు. గన్నవరం విమానాశ్రయంలో ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణ కోసం సీఎం చంద్రబాబు నాయుడు రాసిన లేఖకు స్పందిస్తూ కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుందన్నారు. భవిష్యత్తులో విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ వద్ద మరిన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మైనారిటీ, న్యాయశాఖ మంత్రి ఫరూఖ్, కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజులకు ఖలీలుద్దీన్ ధన్యవాదాలు తెలిపారు.

సమాజ సేవలో యూనియన్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : యూనియన్ బ్యాంకులో పనిచేసి రిటైర్ అయిన రవికుమార్ స్థానిక పాత గుంటూరు సరస్వతి శిశు మందిర్ స్కూల్‌లో విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేశారు. అలాగే బ్యాంకులో రిటైర్ అయిన కొంతమంది ఉద్యోగస్తులు కలిసి ఈ శిశు మందిర్‌కి వాటర్ కూలర్ బహు కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ చక్కగా చదువుకోవాలని సూచించారు. స్కూల్ నిర్వాహకులు మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకుని స్కూల్‌కి మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం పిల్లలకు క్రీడా దుస్తులు పంపిణీ చేసి వాటర్ కూలర్ బహూకరించారు. విశ్రాంత ఉద్యోగులు ఎం.శ్రీనివాసరావు, ఐఎస్ఎస్ మూర్తి, రామకృష్ణ, చెన్నకేశవరావు, వై.శ్రీనివాసరావు, బాలపద్మజ పాల్గొన్నారు.

ఎంఈవో రాజు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు మండల విద్యాశాఖ అధికారిగా డి రాజు గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. చేబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రాజు ఎంఈఓగా ప్రమోషన్ పొంది పొన్నూరు బదిలీపై వచ్చారు. పొన్నూరు మండలంలో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని రాజు తెలిపారు. నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన రాజును పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

వృద్ధుని శవం లభ్యం

విశాలాంధ్ర-తాడికొండ : గుర్తు తెలియని వృద్ధుని శవం లభ్యమైన సంఘటన లాం గ్రామ సమీపంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వద్ద గురువారం జరిగింది. స్థానిక ఎస్ఐ జత్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం 70ఏళ్ల వయసు కలిగిన వృద్ధుని శవం కనుగొనడం జరిగిందన్నారు. లాం వీఆర్వో ఇచ్చిన సమాచారం మేరకు శవాన్ని గుర్తించడం జరిగిందన్నారు. వృద్ధుని వద్ద మద్యం బాటిల్ ఉన్నట్టు గుర్తించారు. దాహంతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి లోకేష్ ఆదేశాలతో టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, ఇతర టీడీపీ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. తాడేపల్లి 4వ వార్డ్‌కి చెందిన పులి రమేష్‌కి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.40,350లు, టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అందచేశారు. తాడేపల్లి బ్రహ్మానందపురం 7వార్డ్ లో మహమ్మద్ షాజిద్ కి రూ.58,500 ల చెక్కును టీడీపీ వార్డ్ అధ్యక్షులు బెజ్జం కుమార్ అందజేశారు.

దోమల నివారణతోనే డెంగీ నిర్మూలన

విశాలాంధ్ర-మంగళగిరి : దోమల నివారణతో డెంగ్యూ వ్యాధి నిర్మూలన సాధ్యమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కె.విజయలక్ష్మి పేర్కొన్నారు. జాతీయ డెంగ్యూ మహోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం నగరంలోని ఎంపీడీఓ కార్యాలయం తెనాలి రోడ్డు వరకూ నిర్మలా ఫార్మసీ విద్యార్థులతో కలిసి ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దోమ కుట్టడం వలన డెంగ్యూ జ్వరం వస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతీ శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. ఇంటిలో వినియోగించని పాత్రల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, పూలకుండీలు, ఫ్రిజ్‌ల్లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి టీఎంకే సుబ్బరాయణం, ఏఎంఓ రాజు నాయక్, ఇందిరానగర్ మార్కండేయ కాలనీ వైద్యాధికారులు డాక్టర్ పి.అనూష, డాక్టర్ సతీష్, నిర్మల ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రేఖా నరేష్ బాబు, స్టూడెంట్స్ కోఆర్డినేటర్స్ జి.రాజరాజేశ్వరి, ఎన్.సుష్మ, ఎస్‌యూఓలు కె.రామరాజు, సుధీర్, సూపర్‌వైజర్లు సాగర్, సైదులు పాల్గొన్నారు.

జగన్‌ను కలిసిన నాయకులు

విశాలాంధ్ర-దాచేపల్లి : మాజీ సీఎం జగన్‌ను తంగెడ గ్రామానికి చెందిన వైసీపీ శ్రేణులు గురువారం కలిశారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి స్థానిక ఉప్పుతోళ్ళ కుటుంబ సభ్యు లను జగన్ దగ్గరకు తీసుకెళ్లారు. వారిలో ఎల్లయ్యతో పాటు ఆయన కుమారుడు హరికృష్ణ ఉన్నారు. పోలీసు కేసుల పరంగా ఇటీవల వారు పడ్డ ఇబ్బందులను ఆయనకు వివరించారు. అదేవిధంగా నడికూడికి చెందిన మైనార్టీ విభాగం నాయకుడు షేక్ సైదా కూడా జగన్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

ఉన్నత పాఠశాలకు స్థల పరిశీలన

విశాలాంధ్ర-దాచేపల్లి : గ్రామీణ మండలంలోని కేసానపల్లిలో ఉన్నత పాఠశాల కోసం స్థల సేకరణలో భాగంగా గురువారం అధికారులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు అక్కడి రెవెన్యూ భూమిని సందర్శించి పరిశీలించారు. ఇక్కడి ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో 234 మంది విద్యార్థులు, 12 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. అయితే ఉన్నత పాఠశాలకు సొంత భవనాల కోసం అవసరమైన స్థలాన్ని గుర్తించారు. దీనిలో భాగంగానే కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలకు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. వారిలో తహశీల్దార్ గోగసాని శ్రీనివాసయాదవ్, ఎంఈఓ పినాకపాణి, ప్రధానోపాధ్యా యుడు రామకృష్ణ, పలువురు నాయకులు ఉన్నారు.

ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణంలోని జయంతి హాస్పిటల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎం.ఆర్.ఐ స్కానింగ్ సెంటర్‌ను గురువారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ప్రారంభించారు. జయంతి హాస్పిటల్ వంటి ప్రైవేట్ సంస్థలు ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో లబ్ది చేకూరుతుందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ , నాయకులు, వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది, పాల్గొన్నారు.

131 మందికి వితంతు పెన్షన్లు: ఎంపీడీవో

విశాలాంధ్ర-దుర్గి: మండలానికి నూతనంగా 131మందికి వితంతు పెన్షన్స్ మంజూరు అయినట్లు ఎంపీడీవో సత్య ప్రసాద్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దుర్గి మండలంలో అర్హులైన 131 మందిని గు ర్తించి వితంతువు పెన్షన్స్ మంజూరు చేసిందని తెలిపారు. ఈ 131మందికి ఆగస్టు 1వ తేదీన పెన్షన్ రూ.4000లను అందజేస్తున్నారు. ప్రతి గ్రామంలో ఉదయం 6గంటలకే పెన్షన్స్ పంపిణీ కార్యక్రమం ప్రారంబించాలని గ్రామ పంచాయతీ సెక్రటరీలకు తెలిపారు.

సెల్ టవర్ ఎక్కి వ్యక్తి హల్‌చల్

విశాలాంధ్ర-ఈపూరు: మండల కేంద్రమైన ఈపూరులోని సెల్ టవర్ ఎక్కి ఒక వ్యక్తి హల్ చల్ చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కొంగ కొండలు తన 45 సెంట్లు భూమిని తహశీల్దార్ ఆన్‌లైన్ లోకి ఎక్కించకుండా ఇబ్బందులకు గురి చేస్తోందని తన భూమిని ఇతరులకు మేలు చేసేలా మార్పులు చేసి ఆన్లైన్ లో నమోదు చేసిందని ఆవేదన చెందుతూ పురుగు మందు డబ్బాతో సెల్ టవర్ ఎక్కి ఆందోళన చేస్తూ, తహశీల్దార్ రాకపోతే దిగనని స్పష్టం చేశారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, ఆయనను సర్దిచెప్పే ప్రయత్నాలు చేశారు. కొండలు భూమి సమస్యపై స్పష్టత ఇవ్వాలని, తహసిల్దార్ ప్రత్యక్షంగా వచ్చి వినాలని డిమాండ్ చేశారు. ఎస్సై ఉమామహేశ్వరరావు బాధితునికి సర్ది చెప్పి తహశీల్దార్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించి కిందకు దిగాడు. గ్రామస్తులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ, బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శాశ్వత తాగునీటి పథకం పూర్తి చేస్తాం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : రూ.210 కోట్లతో వినుకొండ పట్టణానికి శాశ్వత తాగునీటి పథకాన్ని పూర్తి చేస్తామని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని 20వ వార్డు కుమ్మరి బజారులో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఏడాది కూటమి ప్రభుత్వ పాలనను చూసి వైసీపీ నేతలకు మైండ్ బ్లాక్ై ఓర్వ లేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో రౌడీయిజం, గూండా యిజం, నాసిరకం మద్యం, గుట్కాలు, నాసిరకం మద్యం, డ్రగ్స్ ఆంధ్రగా మార్చి అరాచకాలు సృష్టించి ఏపీ బ్రాండ్‌ను సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. సింగపూర్ పర్యటన విజయవంతం చేసుకుని ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తల ఆమోదాన్ని పొందారన్నారు. రాష్ట్రానికి 9.34 లక్షల కోట్లు పెట్టుబడులకు ఒప్పందం కుదిరిందని, ఏడాదిలో రాష్ట్రంలోని నిరుద్యోగులు 10 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ బాబు బాటలు వేస్తున్నారని అన్నారు. కొండకు ఘాట్ రోడ్డు, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణంలో శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నాడు టిడిపి హయాంలో నిధులు తెస్తే బొల్లా బ్రహ్మనాయుడు పూర్తి చేయకుండా పుర ప్రజలకు అన్యాయం చేశారన్నారు. నాడు తాము అనేక అభివృద్ధి పథకాలు, నిధులు తెస్తే వాటిని పూర్తి చేయలేని అసమర్థుడు బ్రహ్మనాయుడు అని ఎద్దేవా చేశారు. వెల్లటూరులో ఆర్ అండ్ బి స్థలంలో అక్రమ నిర్మాణాలు ఆక్రమణలు తొలగించాలని హైకోర్టు ఉత్తర్వులు మేరకు అధి కారులు చర్యలు తీసుకుంటే అధికార పార్టీ దౌర్జ న్యం చేస్తుందని బొల్లా మాట్లాడడం అతని అవివే కానికి నిదర్శనం అన్నారు. నాడు వైసీపీ పాలనలో ఎన్ఎస్పి కాల్వ కట్టపై పరిటాల రవి, ఎన్టీఆర్ విగ్రహాలను కోర్టు ఉత్తర్వులు అంటూ తొలగించ లేదా అని ప్రశ్నించారు. బ్రహ్మనాయుడు కారుకు అడ్డం వస్తున్నాయని సురేష్ మహల్ రోడ్‌లో నివసిస్తున్న పేదల షాపులను తొలగించారని, బాధితులు కోర్టు నుండి స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ బొల్లా షాపులను కూల్చి వేయించారని అన్నారు. పదివేల టన్నుల కందులు ప్రభుత్వం రైతుల నుండి కొనుగోలు చేస్తే కంది రైతుకు అన్యాయం చేసిందని మాట్లాడటం సరికాదన్నారు. నాడు మిరప పంటకు తామర పురుగు ఆశించి రైతులు తీవ్రంగా నష్టపోతే తాము ఆదుకుంటామని బీరాలు పలికిన మీరు ఒక్క రైతునైనా ఆదుకున్నారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఇగ్నేషియస్ వర్ధంతి

విశాలాంధ్ర - వినుకొండ: ప్రపంచ మంతా పునీత లోయోలా ఇగ్నేషియస్ వారి పండుగ ఘనంగా జరుపు కుంటున్న సందర్భంలో స్థానిక ఆర్టీసీ డిపో సమీపం లోని జీవాలయం లోయోలా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కూడా ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ గురుశ్రీ ఫాదర్ ఆంటోనీ ప్రసాద్ ఇగ్నేషియస్ వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ బాల శౌరయ్య పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రసాద్ మాట్లాడుతూ లోయోలా సంస్థల వ్యవస్థాపకులు ఇగ్నేషివస్ వారు లోయోలా కోటలో జన్మించి మారు మనసు పొంది యేసును విశ్వసించి, జేసు సభ స్థాపించినారు. సేవ దృక్పథంతో పనిచేయాలని వారి గుర్తు చే కొనియాడారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబద్ధతగా స్వమిత్వ సర్వే

విశాలాంధ్ర-నూజెండ్ల : నిజాయితీ నిబద్ధతగా స్వమిత్వ సర్వే చేయాలని మండల పరిషత్ అధ్యక్షులు మేడం జయరామిరెడ్డి అన్నారు. మండలంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు విలేజ్ సర్వేయర్‌లకు స్వమిత్వ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటిని గ్రామ కంటకాన్ని స్వమిత్వ సర్వే చేయాలని తెలిపారు. ఈ సర్వే ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు కలిగి ఉన్న గ్రామీణ గృహ యజమానులకు హక్కుల రికార్డును అందిస్తుందని దీనివలన ఆ ఇంటి యజమాని బ్యాంకు నుంచి రుణాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలను పొందటానికి వారి ఆస్తిని ఆర్థిక ఆస్తిగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, మండల సర్వేయర్ చండీరాణి తదితరులు పాల్గొన్నారు.

బావుల్లో గంబూషియా చేపలు విడుదల

విశాలాంధ్ర-దుర్గి: దోమల ఎదుగుదల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అడిగొప్పల గ్రామం లో మలేరియా శాఖ ఆధ్వర్యంలో గురు వారం నీటి బావుల్లో గంబూషియా చేపలు విడుదల చేశారు. లార్వా దశలో ఉన్న దోమల ఎదుగుదలను గంబూ షియా చేపలు నియంత్రిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఆరోగ్య కార్యకర్త సద్దుగురు బాబు, ఆశాలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

క్వారీలో గంబూషియా చేప పిల్లలు విడుదల

విశాలాంధ్ర-మాచర్ల: పట్టణంలోని మునిసిపల్ మంచినీటి క్వారీలో శుక్ర వారం కమిషనర్ దూళిపాళ్ల వేణుబాబు గంబూషియా చేప పిల్లలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ గంబూషియా చేపలు ప్రాణాంతక మైన మలేరియా, డెంగీ, వ్యాధులను కలిగించే దోమలు పుట్టకుండా నీటిలోని లార్వాలను చంపివేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారులు లక్ష్మయ్య, శ్రీనివాసరావు, సూపర్వైజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్లు, క్లీనర్లకు ఇన్సూరెన్స్ చేయించాలి

విశాలాంధ్ర - వినుకొండ: హైర్ బస్సుల్లో డ్రైవర్లకు, క్లీనర్ల రక్షణకు ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సూచించారు. హైర్ బస్ డ్రైవర్స్ మరియు క్లీనర్స్ యూనియన్ పదవ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఆర్టీసీ డిపో నందు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జీవీ పాల్గొన్నారు. డ్రైవర్లు, క్లీనర్ల కుటుంబాలకు రక్షణ ఉండాలని, అందుకు హెయిర్ బస్సు ఓనర్లు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేయించాలని తెలిపారు. ప్రభుత్వం ఆర్టీసీ లో అనేక మార్పులు తెస్తుందని, నూతన బస్సులను ఏర్పాటు చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు : సత్యసాయి జిల్లా చేనేత కేంద్రమైన ధర్మవరంలో చేనేత కార్మికుడు రమణ కుటుంబంపైన తన అనుచరులతో కలిసి దాడి చేసి హత్యాయత్నం చేయబోయిన అక్రమ వడ్డీ వ్యాపారి రాజాను కఠినంగా శిక్షించాలని పల్నాడు జిల్లా జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం అధ్య క్షుడు చిల్లపల్లి సత్యం డిమాండ్ చేశారు. గురు వారం లగడపాడులో జరిగిన చేనేత కార్మికుల ఆత్మీయ సమావేశంలో సత్యం మాట్లాడుతూ చేనేత కార్మికుడు రమణ దంపతులు ఎంత వేడుకున్నా కూడా మానవత్వం చూడకుండా దారుణంగా వ్యవహరించిన వడ్డీ వ్యాపారి మీద హత్యాయత్నం కేసు నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. గత రెండు నెలల వ్యవధిలో ముగ్గురు చేనేత కార్మికులు వడ్డీ వ్యాపారుల ఆగడాలు భరించలేక ఆత్మహత్య చేసుకొన్నారని దర్యాప్తు చేసి నేరస్థులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత కార్మికులకు రుణమాఫీ సౌకర్యం కలిపించాలని, అధునాతన మగ్గాలు అందించాలని, నేతన్న నేస్తం పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షుడు అనుముల వెంకట్రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు బందారు వెంకటేశ్వర్లు, మహిళా కమిటీ అధ్యక్షులు సామ్రాజ్యం, రామారావు, బ్రహ్మయ్య, రాములు, తిరుపతిరావు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

యలవర్తి వెంకటేశ్వరరావు, S/o.సాంబయ్య, డోర్. నెం.1134482, రాజపోలు,చెరుకుపల్లి(మం), బాపట్లజిల్లా-522259 అనే నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నాకు చెందిన గుంటూరు గ్రామ డి.నెం.970లోని ప్లాట్ నెం.127 ఖాళీ నివేశన స్థలమునకు సంబంధించిన ఆస్తియొక్క ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు 6043/1998 ఎస్.ఆర్.ఓ గుంటూరున ది.26-07-2025న జిరాక్స్ నిమిత్తం హౌసింగ్‌బోర్డు కాలనీ సెంటర్ గుంటూరు నందు జిరాక్స్ తీయించుకొని తిరిగి ఇంటికి వెళ్ళు క్రమంలో చూసుకొనగా సదరు ఒరిజినల్ లింకు విక్రయ దస్తావేజు 6043/1998 కనిపించలేదు. ఆ చుట్టుప్రక్కల ఎంత వెదికిననూ దొరకలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల పై అడ్రస్ నందు అంద జేయగలరు. అట్లుగాక ఎవరైనా సదరు దస్తావేజును దుర్వినియోగ పరచినయెడల నేను తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటున్న జగన్ : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పరామర్శలు, పలకరింపుల ముసుగులో రాష్ట్రంలో అలజడులు రేపి, శాంతిభద్రతల సమస్యలు సృష్టించి పెట్టుబడులు రాకుండా చేయాలన్న తన పన్నాగాలు పారడం లేదన్న అక్కసు, అసూయ జగన్‌లో కనిపిస్తోందని, ఆ ద్వేషంతోనే ఆయన ప్రభుత్వంపై, పోలీస్ వ్యవస్థపై అభాండాలు వేస్తూ, దుష్ప్రచారం చేస్తున్నాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని ఆర్.వి.ఎస్.సి.వి.ఎస్ హైస్కూల్‌లో రూ.50లక్షల ఎంపీ నిధులతో నిర్మించ తలపెట్టిన 3వ తరగతి క్లాస్ రూమ్‌ల నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజతో కలిసి ప్రత్తిపాటి గురువారం శంఖుస్థాపన చేశారు. అనంతరం పాఠశాలలోని

తరగతి గదుల్ని వారు పరిశీలించి ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి వారికి సూచించారు. ప్రతి విద్యార్థి మేథస్సు, ప్రతిభాసామర్థ్యాలను జాగ్రత్తగా పసిగట్టి, వారు గ్రహించే విధంగా సరళతరంగా విద్యాబోధన చేయాలన్నారు. నాడు-నేడు పేరుతో గతపాలకులు విద్యారంగాన్ని భ్రష్టుపట్టిస్తే, రాష్ట్ర విద్యావ్యవస్థను దేశానికే ఆదర్శంగా నిలపాలన్న సత్సంకల్పంతో లోకేశ్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారని ప్రత్తిపాటి చెప్పారు. పేయింగ్ గెస్ట్ చేస్తున్న పెయిడ్ రాజకీయాలను ప్రజలు నమ్మడం లేదన్న ప్రత్తిపాటి, ప్రభుత్వంపై ఆయన చేస్తున్న ఆరోపణలన్నీ పచ్చి అబద్ధాలేనన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, వైస్ చైర్మన్ పిల్లి కోటి, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమాల రవి, కందుల రమణ, కంచర్ల కరుణ, కునల ప్రమీల, కొత్త కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు మైలవరపు శివానంద, బేతంచర్ల కోటేశ్వరరావు, మున్సిపల్ డి.ఈ రహీమ్, తదితరులున్నారు.

ఆర్యవైశ్య యువకులు రాజకీయాల్లోకి రావాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆర్యవైశ్య యువకులు రాజకీయాల్లోకి రావాలని న్యూఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా అన్నారు. ఈ మేరకు గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు రేఖ గుప్తాను శాలువా..

పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ సందర్భంగా రేఖ గుప్తా మాట్లాడుతూ వందల కిలోమీటర్లు దూరం ప్రయాణించి శుభాకాంక్షలు తెలియజేయటం నాకు ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. ఏ కష్టం వచ్చినా..ఏ ఇబ్బంది వచ్చినా తాను అండగా నిలుస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కండె నాగ రాజేష్ మాట్లాడుతూ భారతదేశంలోనే మొదటిసారిగా ఆర్యవైశ్య మహిళ సీఎంగా ఎన్నికై చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ యువమోర్చా అధ్యక్షులు మిట్ట వంశీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కండే వెంకట నాగేందర్, అధ్యక్షులు శబరి వరప్రసాద్, పల్నాడు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మాశెట్టి సాత్విక్, సింగంశెట్టి శ్రీనివాస్, 26 జిల్లాల అధ్యక్షులు, ఆర్యవైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విద్యుత్ బకాయి వసూలు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలి

లోకాయుక్తకు న్యాయవాది సుభాని ఫిర్యాదు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పశ్చిమ మాజీ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌కి సంబంధించిన స్పిన్నింగ్ మిల్లుల రూ.42 కోట్ల బకాయిలు పడే వరకు చర్యలు తీసుకోకుండా, వసూలు చేయకుండా నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది షేక్ సుభాని గురువారం ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త, ఉప లోకాయుక్తలకు రిజిస్టర్ పోస్టు ద్వారా అధికారిక ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో మాజీ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ రావుకు సంబంధించి విద్యుత్ బకాయిలు రూపంలో రూ.42 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని, రెండు సంవత్సరాలుగా విద్యుత్ శాఖ అధికారులు ఏ చర్యలు లేకుండా నిర్లక్ష్యం వహించారని పేర్కొన్నారు. విచారకరమని, విద్యుత్ చట్టం-2003, రెవెన్యూ రికవరీ చట్టం-1890 కింద బకాయిలను వసూలు చేయడానికి జిల్లా కలెక్టర్ ద్వారా 'సి' జారీ చేయాలని, అలాగే బాధ్యతారాహిత్యం చూపిన అధికారులు మీద విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని లోకాయుక్తకి ఫిర్యాదు చేసినట్లు షేక్ సుభాని తెలిపారు.

ఘనంగా రణక్షేత్ర క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : ఎన్నారై మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ మైదానంలో రణక్షేత్ర క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు వలన శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యానికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. క్రీడలు ఒత్తిడిని తగ్గించి ఏకాగ్రతను పెంచుతాయని, జట్టు కృషి, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందిస్తాయని అన్నారు. టేబుల్ టెన్నిస్, వాలీబాల్, చెస్, రన్నింగ్, బాస్కెట్ బాల్, లాంగ్ జంప్, కబడ్డీ పోటీలు, క్యారమ్స్ మొదలగు పోటీలు జరుగుతున్నాయి. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంబానీ, అదానీల కోసమే ఆపరేషన్ కగార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అంబానీ, అంబానీలకు మధ్య భారతంలోని ఖనిజ వనరులను దోచిపెట్టేందుకే ఆపరేషన్ కగారి పేరుతో గిరిజనులను, విప్లవకారులను కేంద్ర ప్రభుత్వం కాల్చి చంపుతోందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్ విమర్శించారు. గురువారం సాయంత్రం బ్రాడీపేటలోని యూటీఎఫ్ హాలులో దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం(పీడీఎం) ఆధ్వర్యంలో ఉద్దంసింగ్ 85వ సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు పీడీఎం రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిలకా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో వచ్చే ఏడాది మార్చి 31 నాటికి విప్లవకారులను నిర్మూలిస్తానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించడం ప్రజాస్వామిక వాదులను ఆందోళనకు గురిచేస్తుందన్నారు. పర్యావరణాన్ని గిరిజనులను రక్షించుకోవడం కోసం ఉద్దంసింగ్‌ను స్ఫూర్తిగా తీసుకొని మరో దేశ స్వాతంత్ర పోరాటానికి ప్రజలంతా నడుంకట్టాలని పిలుపునిచ్చారు. విరసం అధ్యక్షులు అరసవిల్లి కృష్ణ, వీసీకే పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ మాట్లాడారు. ప్రజా కళా మండలి బృందం పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వి.కోట నాయక్, వై.వెంకటేశ్వరరావు, డి.సుధాకర్, విప్పర్ల ముత్తయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతమే లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

అన్నారు. గోరంట్ల పిఏసిఎస్ (సొసైటీ) చైర్మన్‌గా ఘంటసాల సోమశేఖర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం గోరంట్ల, ఆంజనేయ స్వామి ఆలయం సెంటర్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సకాలంలో రైతులకు ఎరువులు, విత్తనాలతో పాటు సౌకర్యాలు కల్పించేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కృషి చేయాలన్నారు. సాగునీరు, తాగునీరు కాలువల మరమ్మతు పనులను నియోజకవర్గంలో నూరు శాతం పూర్తి చేస్తున్నామని తెలిపారు. రైతులకు కావాల్సిన డ్రిప్ ఇరిగేషన్, వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ప్రభుత్వ సబ్సిడీతో అందజేస్తున్నామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో సొసైటీల ద్వారా కోట్లాది రూపాయలు దారి మళ్లించారని, వారిపైన కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఘంటసాల సోమశేఖర్ మాట్లా డుతూ సంఘాన్ని పారదర్శకంగా నడిపిస్తూ, గ్రామీణ వ్యవసాయదారులకు ఆర్థిక బలాన్ని అందించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పిఏసిఎస్ చైర్మన్ ఘంటసాల సోమశేఖర్ చేత బూర్ల రామాంజనేయులు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిడ్‌క్యాప్, ఏపీఐడీసీ చైర్మన్లు పిల్లి మాణిక్యారావు, డేగల ప్రభాకర్, టిడిపి సీనియర్ నాయకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, ఎర్రంశెట్టి వేణు గోపాల్, తాళ్ల నాగరాజు, కార్పొరేటర్ ఎర్రంశెట్టి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నూతన సచివాలయ సిబ్బందికి సహకరించాలి

విశాలాంధ్ర-దుర్గి : ఆగస్టు 1వ తేదిన జరిగే పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో నూతనంగా వచ్చిన సచివాలయం ఉద్యోగులకు వీఓఏలు సహకారం అందించాలని ఎంపీడీఓ సత్య ప్రసాద్ కోరారు. మండల కేంద్రమైన దుర్గి వెలుగు కార్యాలయంలో సీసీ, వీఓఏలకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇటీవల ఉద్యోగులను ఒకచోట నుంచి మరొక చోటికి మార్పులు చేయడం వలన కొత్త వారికి అవగాహన కల్పించాలని ఈ సమావేశం తలపెట్టామన్నారు. ఏవో శివప్రసాద్ మాట్లాడుతూ మీ పరిధిలో ఉన్న వివిధ రకాల పెన్షన్‌దారులను కొత్తగా వచ్చిన పంపిణీదారులకు చూపించాలని కోరారు. పెన్షన్ త్వరగా పంచటానికి ప్లాన్ చేశామన్నారు. ఇందులో సీసీలతో పాటు పొదుపు గ్రూప్ లీడర్లు కూడా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రంగారెడ్డి, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

కరుణాకర్ సేవలు ఎనలేనివి: కాళహస్తి

విశాలాంధ్ర-పెదనందిపాడు : రాష్ట్ర అభివృద్ధికి కరుణాకర్ ఎనలేని సేవలు అందించనున్నారని పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల పాలకవర్గం అధ్యక్షుడు,

విశ్రాంత ఏఎస్పీ కాళహస్తి సత్యనారాయణ పేర్కొన్నారు. ముఖ్యంగా సోలార్ వంటి రంగాల్లో రాష్ట్రానికి సేవలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపించబోతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల జరిగిన సింగపూర్ పర్యటన విజయవంతంగా పూర్తయ్యింది. ఈ సందర్భంగా అక్కడి తెలుగు ప్రవాస భారతీయులు, నిపుణులు, విద్యావంతులు, అభివృద్ధి ఆకాంక్షించే ఎన్ఆర్ఐ కంచేటి కరుణాకర్ పర్యటన విజయాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. సత్యనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా ముప్పాళ్ల మండలం నార్నేపాడుకు చెందిన కంచేటి సుధాకర్ ప్రఖ్యాత జర్మన్ సంస్థ సీమెన్స్ మొబిలిటీలో హెడ్ ఆఫ్ ఇంజినీరింగ్ హోదాలో సేవలందిస్తున్నారు. నాగార్జున విశ్వ విద్యాలయంలో బీటెక్ పూర్తి చేసి, సింగపూర్‌లోని ప్రతిష్ఠాత్మక నాన్యాంగ్ టెక్నాలజికల్ యూనివర్సిటీలో ఎంఎస్ చదివారని, చంద్రబాబు దార్శనికత, పట్టుదల, ప్రజాప్రయోజనాలను కాంక్షించే విధానం భవితరాల పట్ల ఒక మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ఇంజనీరింగ్, టెక్నాలజీ రంగాల్లో విద్యార్థులు ముందుకు రావడంలో ఆయనే ముందడుగు వేశారన్నారు. సుధాకర్ ప్రస్థానానికి అదే తార్కాణమని, ఆయన స్మార్ట్ మొబిలిటీ, డిజిటలైజేషన్ రంగాల్లో విశేష అనుభవాన్ని సంపాదించారు. అంతర్జాతీయ స్థాయిలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురణలు చేశారని, అమరావతి 2.0 అభివృద్ధిలో సింగపూర్ తెలుగు ప్రజలు కీలక పాత్ర పోషిస్తారని, తమ అనుభవాలు, పెట్టుబడులు, ఆలోచనలతో రాష్ట్ర అభివృద్ధికి బలమైన మద్దతుగా నిలుస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

ఆదాయాన్ని పెంచుకోవాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల: ఆదాయ వ్యయాలను పరిశీలించి గ్రామపంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలని గౌరవ పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ సూచించారు. దుగ్గిరాల గ్రామపంచాయతీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్‌కి సంబంధించి స్వర్ణ పంచాయతీ పోర్టల్ నందు ఇంటి పన్నుల డేటా ఎంట్రీను తనిఖీ చేశారు. గ్రామపంచాయతీలో ఇంకను అసెస్ చేయవలసిన ఇంటి పన్నులను సత్వరమే కొలతలు నిర్వహించి ఆగస్ట్ 10న తన కార్యాలయంలో హాజరై నివేదిక సమర్పించాలని ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలు

విశాలాంధ్ర-తాడేపల్లి: జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కుంచనపల్లిలోని గీతాంజలి స్కూల్ సిబిఎస్ఈలో జిల్లా స్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలు గురువారం ముగిశాయి. ముందుగా కార్యక్రమం పాఠశాల కరెస్పాండెంట్ రమాదేవి అధ్యక్షతన జరిగింది. జిల్లా రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు మాట్లాడుతూ ఈ పోటీలకు

సుమారుగా 100 మంది వివిధ పాఠశాల నుండి పాల్గొన్నారని అన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెన్స్ రమాదేవి, ప్రిన్సిపాల్ దీనకుమారి, వైస్ ప్రిన్సిపాల్ మౌనిక, గుంటూరు జిల్లా రోప్ స్కిప్పింగ్ అసోసియేషన్ కార్యదర్శి తిరుపతిరావు, ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, నిర్వహణ కార్యదర్శి ఇమ్మనియేలు రాజు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలు గా కింగ్ ఎమి ఫిట్నెస్ సెంటర్, రన్నర్స్ వెస్ట్‌బెర్రీ స్కూల్ తెనాలి, థర్డ్ ప్లేస్ గీతాంజలి స్కూల్ కుంచపల్లి కి బహుమతులు అందజేశారు.

భవన కార్మికులను కలిసిన జీవీ

విశాలాంధ్ర-వినుకొండ : సుపరి పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు గురువారం 20వ వార్డులో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలు అడుగుతూ ముందుకు సాగారు. ఈ క్రమంలో ఓ భవనం నిర్మాణ కార్మికుల వద్దకు వెళ్లి కొద్దిసేపు వారితో మాట్లాడారు. సంక్షేమ పథకాలు అన్ని అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఓ మహిళ కార్మికురాలు తనకు ఇల్లు లేదని, తండ్రి వద్దే ఉంటున్నామని, ఇల్లు అవసరమని అడగ్గా. మరి కొంతమంది కార్మికులు కూడా తమకు సొంత ఇల్లు లేవని జీవికి వివరించారు. తక్షణం ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలని వారిని కోరారు.

కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికల నిర్వహణకు గురువారం 12 నామినేషన్లు వచ్చాయని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికల నిర్వహణ అధికారి డి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 1 వరకు పాలకవర్గ ఎన్నికల నామినేషన్లు స్వీకరణ జరుగుతుందని, బుధవారం వివిధ పదవులకు 5 నామినేషన్లు రాగా గురువారం 12 నామినేషన్లు వచ్చాయన్నారు. వాటిలో వైస్ ప్రెసిడెంట్‌కి 2, సెక్రటరీకి 2, జాయింట్ సెక్రటరీకి 2, ట్రెజరర్ 1, ఎగ్జిక్యూటివ్ బాడీమెంబర్స్ పురుషుల నుంచి 4, ఎగ్జిక్యూటివ్ బాడీమెంబర్స్ మహిళల నుంచి 1 నామినేషన్లు వచ్చాయని తెలి యచేశారు. 30, 31 తేదీలలో మొత్తం 17 నామినేషన్లు వచ్చాయని, ఆగస్టు 1న కూడా నామినేషన్లు వేయుటకు అవకాశం ఉన్నందున, ఆసక్తి కలిగిన సభ్యులు నామినేషన్లు వేయవచ్చునని తెలియచేశారు.

శౌచాలయాల అభివృద్ధికి గ్రామీణ బ్యాంక్ సహాయం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు శౌచాలయాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సహాయం అందించింది. ఈ సదుపాయం దాదాపు 450 మంది ఉద్యోగులు, 150 మంది ప్రజలు ఉపయో గించుకోవడానికి వీలు కల్పిస్తుంది. బ్యాంక్ ఛైర్మన్ కె.ప్రమోద్ కుమార్ రెడ్డి గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని గురువారం కలిసి శౌచాలయాల అభివృద్ధి కోసం బ్యాంక్ తరపున రూ.3.80 లక్షలు చెక్కును అందించారు. బ్యాంక్ సామాజిక బాధ్యతా కార్యక్రమంలో భాగంగా ఈ అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టారన్నారు. జనరల్ మేనేజర్ హరీష్ బేతా, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహీపాల్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ వాసుదేవ కుమార్ పాల్గొన్నారు.

కరెంట్ పోల్స్, వీధిదీపాలు ఏర్పాటు చేయాలి

కమిషనర్‌కు వ్యవసాయ కార్మిక సంఘం నేతల వినతి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో దళిత కాలనీ రోడ్డులో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ షేక్ ఆలిం భాషాకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ లూథరన్ చర్చి వద్ద నుంచి పాలడుగు కోటేశ్వరరావు ఇంటి వరకు వీధి స్తంభాలు, వీధిలైట్లను ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరినట్లు చెప్పారు. వీధి దీపాలు లేకపోవడం వలన రాత్రి సమయాల్లో రహదారంతా చీకటితో నిండి ఉండుట వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాలు పాలవడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా కొందరు ఆకతాయిలు మద్యం సేవించి అర్ధరాత్రి సమయంలో సంచరించుట జరుగుతుందని తెలిపారు. ఎస్సీ కాలనీ ప్రజలు పగలంతా కుటుంబ పోషణ కోసం పనిచేసుకుని రావడం జరుగుతుందని, రాత్రి సమయంలో విశ్రాంతి తీసుకోవాల్సి ఉండగా అర్ధరాత్రి సమయంలో కొందరు మద్యం సేవించి వాహనాలతో రాకపోకలు సాగిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. రాత్రి సమయాల్లో ప్రార్థనకు వెళ్లి నుంచి ఇంటికి వచ్చు సమయంలో చీకటిలో రావాలంటే చాలా ఇబ్బందికరంగా ఉందని తక్షణమే కరెంటు స్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి ఎస్సీ కాలనీ ప్రజల సమస్య పరిష్కారం చేయాలని కమిషనర్‌కు విజ్ఞప్తిచేశారు. వెంటనే కమిషనర్ స్పందిస్తూ సమస్యను త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పంతగాని దాసు, సీపీఐ గ్రామ కార్యదర్శి జాలాది విజేందర్ రావు, గుర్రంకొండ సత్యానందం, పాలడుగు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం

విశాలాంధ్ర-పెదకాకాని : భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ) రాష్ట్ర పిలుపుమేరకు పెదకాకాని మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా పెదకాకాని సెంటర్‌లో పోస్ట్ కార్డులు వ్రాయడం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పుప్పాల సత్యనారాయణ రాష్ట్ర భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డును గత వైసీపీ ప్రభుత్వం జీఓ 1214ను ప్రవేశపెట్టి కార్మికులకు అన్యాయం చేసి బోర్డులో ఉన్న రూ.1200 కోట్లను ప్రభుత్వ అవసరాలకు దారి మళ్లించిందన్నారు. గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు పునఃప్రారంభిస్తామని పెండింగ్‌లో ఉన్న క్లైములకు నిధులు చెల్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి కార్మికులందరి చేత ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి 13 నెలల కాలం పూర్తయినా ఇంతవరకు సంక్షేమ బోర్డు ఊసే ఎత్తకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ విషయమై మండలంలోని కార్మికులం దరూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు పోస్ట్ కార్డులు వేసి తద్వారా కార్మిక సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లి సంక్షేమ బోర్డు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానం మేరకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న 46 వేల క్లైములకు నిధులు మంజూరు చేసి కార్మికులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల దేవిద్‌రాజు, దానబోయిన సాంబశివరావు, కట్టెబోయిన శ్రీనివాసరావు, రఫీ, మస్తాన్, యేసయ్య, మాబు సుభాని తదితరులు పాల్గొన్నారు.

రేపటి ధర్నా విజయవంతం చేయాలి: ఫ్యాప్టో

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉద్యోగ, ఉపాధ్యాయ బకాయిలు విద్యారంగా ఆర్థిక సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు ఆగస్టు 2వ తేదీన గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ కె.నరసింహారావు కోరారు. ధర్నా సన్నాహక సమావేశం స్థానిక ఏపీటీఎఫ్ 257 గుంటూరు జిల్లా కార్యాలయంలో ఫ్యాప్టో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫ్యాప్టో చైర్మన్ కె.నరసింహారావు, సెక్రటరీ జనరల్ కె.వీరాంజనేయులు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ యు.రాజశేఖర్, డీకే సుబ్బారెడ్డి, ఎండీ ఖలీల్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.బసవలింగారావు, ఎండీ సాలార్ బేగ్, బాలాజీ సీనియర్ ఉపాధ్యాయ నాయకులు విజయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. ఆర్థిక సమస్యలు సాధన కోసం ఆగస్టు 2వ తేదిన జరుగు ధర్నాలో ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కౌలు రైతులకూ అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : సాగు చేయని భూ యజమానులకు ముందుగా అన్నదాత సుఖీభవ పథకం(పెట్టుబడి సాయం) ఇచ్చి సాగు చేసే కౌలు రైతులకు రెండో విడతలో ఇస్తామని చెప్పటం దుర్మార్గమని, వాస్తవంగా పంటలు పండిస్తుంది కౌలు రైతులేనని కాబట్టి భూమి లేని కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకాన్ని ఆగస్టు 2న అందించాలని గుంటూరు జిల్లా కౌలు రైతు సంఘ కార్యదర్శి జగన్నాథం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవ పథకం, పీఎం కిసాన్ పథకాల డబ్బులు మొదటి విడత విడుదల చేస్తున్నామని చెప్పారు. కానీ అందులో కౌలు రైతుల గురించి మాట్లాడుతూ రెండో విడత ఇస్తామని చెప్పటం సిగ్గుచేటని, భూమిలేని కౌలు రైతులు అందరికీ కూడా తక్షణమే అమలు చేయాలని ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో మారిన పరిస్థితులను పరిగణలోకి తీసుకున్నట్లు లేదు. వెబ్‌ల్యాండ్‌లో నమోదైన భూమి ఆధారంగా పథకాన్ని అందించడం అంటే భూయజమానులకు అనుకూలంగా ఈ పథకాన్ని రూపొందించినట్లు స్పష్టంగా తెలుస్తోంది.

చారిత్రక వాస్తవాలు వెల్లడించాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల: ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతాయుత స్థానంలో ఉన్న పవన్ కళ్యాణ్ హీరోగా హరిహర వీరమల్లు పేరుతో చరిత్రక వాస్తవాలను వక్రీకరించి సినిమా తీయడం శోచనీయమని వైఎస్సార్ సీపీ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ సుభాని పేర్కొన్నారు. గురువారం దుగ్గిరాలలో మీడియాతో ఆయన మాట్లాడుతూ కట్టు కథతో సోదరులు వలే కలిసి మెలసి ఉంటున్న హిందూ ముస్లింల మధ్య అపోహలు పెంచేలా చిత్ర కథాంశం ఉండడం సరైంది కాదన్నారు. చారిత్రక ఆధా రాలు లేని కాల్పనిక కథ హరిహర వీరమల్లు అని వామపక్షాలు ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయని, చిత్ర కథలో అభూత కల్పనలపై పవన్ కళ్యాణ్ స్పందించి, చారిత్రక వాస్తవాలను ప్రజలకు వెల్లడించా లన్నారు. 1618లో జన్మించిన ఔరంగజేబు, 1687లో గోల్కొండ మీదకి దండయాత్ర చేసి నట్లు చరిత్ర చెబుతుందని, అప్పటికే చనిపోయి 200 ఏళ్లు అయిన హరిహర వీరమల్లు.. ఔరం గజేబుతో యుద్ధం ఎలాచేశారో చెప్పాలన్నారు. 1355లో చనిపోయిన వీరమల్లు1591లో కట్టిన చార్మినార్ వద్ద యుద్ధం ఎలా చేశారని ప్రశ్నించారు. సత్య దూర చిత్రీకరణను ఖండిస్తున్నామన్నారు. హరిహర వీరమల్లు చిత్ర కథానాయకుడు, దర్శక, నిర్మాతలు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ముస్లిం మనోభావాలను కించపరిచేలా.. ముస్లింలపై ద్వేషాన్ని పెంచేలా చిత్రం ఉందని, ఇది జాతీయ ఐక్యత, సమగ్రతకు విఘాతం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

కనపడుటలేదు

CR.NO.121/2025 U/S MAN MISSING

సమాచారం తెలిపిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును

SHO [CI]
Tadikonda P.S
8688831374

మంతెన మల్లేశ్వరరావు
S/O.మంతెన వెంకటేశ్వర్లు
వయస్సు 40సం లు.
పడమట విధి రామాలయం గుడి దగ్గర
తాడికొండ గ్రామం (మం) గుంటూరు జిల్లా.
889060367,6303194298
9441504361

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి : మున్సిపల్ కమిషనర్ ఎల్ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-పెడన : విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పని సరని మున్సిపల్ కమిషనర్ లింగం రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. పెడన పురపాలక సంఘ కార్యాల యంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న పిచ్చుక వెంకట గిరి ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా గురువారం కార్యాలయంలో సమావే శాన్ని ఏర్పాటు చేసి ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కమిష నర్ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా ప్రసాద్ తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతతో పనిచేశారని, పురపాలక సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ కటకం ప్రసాద్, టౌన్ ప్లానింగ్ అధికారిణి బళ్ళ. సృజన కుమారి, మున్సిపల్ ఏఈ రామాంజనేయులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏసు బాబుకు రాధాకృష్ణుల జ్ఞాపిక

విశాలాంధ్ర-పెదపారుపూడి : స్థానిక ఎంపీడీవో ఆఫీస్ టైపిస్ట్ కొలుసు ఏసు బాబుకు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఎంపీపీ గోగం సురేష్‌లు రాధాకృష్ణుల చిత్రపటంతో కూడిన జ్ఞాపకను గురువారం అందించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కొలుసు యేసు బాబు ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ఏసుబాబు 33 సంవత్సరముల 7 నెలల 28 రోజులు తన ఉద్యోగ ప్రయాణం కొనసాగించి నేటితో ముగించటం జరిగిందని అన్నారు. ఇప్పటినుండి తన భావి జీవితం సంతోషంగా ఆనందంగా తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రు లతో గడపాలని, ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డీవో విమాదేవి, ముదినేపల్లి ఎంపీడీవో రామకృష్ణ, నందివాడ ఎంపీడీవో మల్లీ శ్వరి, డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ రామ్మోహన్ రావు, సీనియర్ అసిస్టెంట్ బేగం, జూనియర్ అసిస్టెంట్ స్వరూప్, టీడీపి నాయకులు మసిముక్కు రాంబాబు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్

విశాలాంధ్ర-చల్లపల్లి : విద్యార్థులకు పాఠాలు బోధించటమే కాకుండా వారికి ఇతోధికంగా సహా య సహకారాలు అంది ంచి ప్రోత్సహిస్తున్నారు పురిటిగడ్డ జడ్పీహైస్కూల్ ప్లస్ తెలుగు అధ్యాపకురాలు డా.ఓలేటి ఉమాసరస్వతి. ఇంటర్ చదువుతున్న 12 మంది విద్యార్థులకు గురువారం రూ.10వేల విలువైన స్టడీ మెటీరియల్ను ఇన్చార్జి హెచ్ఎం కె.సురేష్ చేతులమీదుగా బహూకరించారు. పాఠశాలకు సంబంధించిన ఎకో క్లబ్ యాక్టివిటీలో చురుకుగా ఉండే విద్యార్థు లకు క్రీడా సామాగ్రిని బహుమతిగా అందించారు. విద్యార్థులకు చేయూత అందిస్తూ వారిని ప్రోత్సహిస్తున్న తెలుగు అధ్యాపకురాలు ఉమాసరస్వతిని హెచ్ఎం, అధ్యాపక బృందం అభినందించారు. ఈసేవా కార్యక్రమంతో పాటుగా డ్రాప వుట్గా ఉన్న శ్రీకాకుళంకు చెందిన ముగ్గురు విద్యార్థినిలను డా.ఉమాసరస్వతి పురిటిగడ్డ హైస్కూల్ ప్లస్లో ఇంటర్మీడియట్ బైపిసిలో చేర్చారు.

చల్లపల్లి తహసీల్దార్‌కు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ సన్మానం

విశాలాంధ్ర-చల్లపల్లి : జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ చేతులమీదుగా చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి సన్మానం అందుకు న్నారు. మచిలీపట్నం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కృష్ణాజిల్లా రెడ్‌క్రాస్ వార్షిక సాధారణ సమావేశంలో రెడ్ క్రాస్ సొసైటీకి నిధుల సేకరణలో సహకారం అందించినందుకు తహసీల్దారు సన్మానించి జ్ఞాపికను అందించారు. డీఆర్వో కె.చంద్రశేఖరరావు, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కోశాధికారి పి.రామచంద్రరాజు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీఎస్ఎస్. బాలాజీ, భవిరి శంకరనాథ్ ఉన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖకు నిధుల సేకరణలో విశేష సహకారం అందించిన చల్లపల్లికి చెందిన డీఆర్వో సిసి తూము వెంకటేశ్వరరావును ఇన్చార్జి కలెక్టర్, డీఆర్వో, రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

నేటి నుంచి ఇండియన్ నెఫ్రాలజీ సొసైటీ సదరన్ చాప్టర్ వార్షిక సదస్సు

- ఎస్ఎస్ కన్వెన్షన్ నందు మూడు రోజుల పాటు కార్యక్రమాలు
- సదస్సుకు హాజరుకానున్న 600 మంది ప్రతినిధులు
- 4వ వార్షిక సదస్సు బ్రోచర్లను ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడలబ్బీపేట: మూత్ర పిండాల వ్యాధులకు సంబంధించిన అత్యాధునిక వైద్య చికిత్సల గురించి చర్చించేందుకు నగరంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ వేదిక కానుంది. ఇండియన్ నెఫ్రాలజీ సొసైటీ సదరన్ చాప్టర్ 44వ వార్షిక సదస్సు శుక్ర వారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించ నున్నట్లు ప్రఖ్యాత నెఫ్రాలజిస్టు డాక్టర్ నలమాటి అమ్మన్న తెలిపారు. సదస్సుకు సంబంధించిన బ్రోచర్లను ఆయన ఆవిష్కరించారు. సూర్యారావు పేటలో గురువారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ అమ్మన్న మాట్లా డుతూ శుక్రవారం సాయంత్రం జరిగే ప్రారంభోత్సవ వేడుకలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి. శ్రీహరి రావు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన దాదాపు 600 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవు తారని వెల్లడించారు. అత్యాధునిక నెఫ్రాలజీ చికి త్సలు, ఆధునిక ఔషధాలు, నవీన ఆవిష్కరణ గురించి చర్చించే దుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని పేర్కొ న్నారు. నెఫ్రాలజీ వైద్య విభాగానికి సంబంధించి విజ్ఞాన సర్వస్వంగా ఈ సదస్సుకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. వివిధ అంశాలపై నిపుణుల ప్రసంగాలు, ఆధునిక చికిత్సా విధానాలపై విశ్లేషణలు, చికిత్సల్లో ఎదురయ్యే సంక్లిష్టతలపై సదస్సులో చర్చా కార్యక్రమాలు జరుగుతాయని డాక్టర్ అమ్మన్న వివరించారు. దక్షిణ భారతదేశం లోని నెఫ్రాలజిస్టులకు, యువ వైద్య నిపుణులకు తమ పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవడానికి ఈ సదస్సు గొప్ప అవకాశం అని ఆయన పేర్కొ న్నారు. డాక్టర్ రాధిక, డాక్టర్ శిరీష పాల్గొన్నారు.

కూచిపూడి రహదారులు అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడి గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని కట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీల పర్యవేక్షణలో సత్వరం యుద్ధప్రాతిపదికన కూచి పూడికి చేరే రహదారులను అభివృద్ధి పరచాలంటూ కూచిపూడి రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు,రోటరీ జిల్లా 3020 అసిస్టెంట్ మాజీ గవర్నర్, కూచిపూడి అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు, బార్లపూడి నీటి వినియోగదారుల సంఘం మాజీ అధ్యక్షుడైన కోనేరు ఆనంద్ గురువారం పత్రిక ముఖంగా కోరారు. తెలుగు జాతికళను సొంతం చేసుకున్న కృష్ణా జిల్లాలో నాట్య క్షేత్రమైన కూచిపూడిని అభివృద్ధి చేసి గొప్ప పర్యాటక కేంద్రంగా రూపొందించి పర్యాటకులను ఆకర్షించే కూచిపూడి కి వెళ్లాలంటేనే రహదారులు నూతులు, గోతులుగా మారడంతో భయపడి గత ఐదేళ్లకు పైగా ద్విచక్ర వాహనాలపై, కారులపై ప్రయాణం చేయలేని పరిస్థితినిదీనికి కారణం కూచిపూడి కి ఏ వైపు నుంచి చూసినా రహదారులు శిధిలమైపోవడ మేనని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో శిధిలమైపోయిన రహదా రులు కూటమి ప్రభుత్వంలో నైనా అభివృద్ధి చెందుతాయని భావిస్తే అక్కడ కూడానిరాశే ఎదురు అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చేపట్టాలని ఆయన సూచించారు.

సేంద్రీయ పంట మొక్కల నాటుట

విశాలాంధ్ర-తిరువూరు: పంటలో 35 శాతం సేంద్రియ పంట పండించాలని లక్ష్యంలో భాగంగా అంజనేయపురం గ్రామంలో కొమ్మినేని ఆచారి అనే రైతు పొలం లో సేంద్రీయ పంటలు పండించుటకు గురువారం స్టేట్ ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ ఆధ్వర్యంలో సేంద్రియ పంట మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా దేవదత్తు మాట్లాడుతూ మొత్తం పంటలో 35 శాతం సేంద్రియ విధానంలో పండించడం వలన ప్రజారోగ్యాన్ని కాపాడాలని, ఇదే విధంగా రాబోవు సంవత్సరాల్లో సేంద్రియ పంట శాతాన్ని పెంచుతూ మానవాళికి అవసర మైన ఆహారాన్ని పూర్తిగా సేంద్రియ పద్ధతిలో పండించి పండించడం వలన ఇప్పుడు ఉన్నటువంటి గ్లోబల్ వార్మింగ్ వలన వచ్చు రోగాలను దరిజేరనివ్వకుండా కాపాడు కొవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో మామిడి నరసింహారావు, యాటా నాగ రాజు, వెంపాటి రాంబాబు, పి విజయలక్ష్మి, యాట రామకృష్ణ, నెక్కడపు శ్రీనివాస రావు, వలబోయిన పుల్లయ్య, కొంగర రామారావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు భోజనాలు

విశాలాంధ్ర-గుడివాడ : పర్వతనేని ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా పలు వృద్ధుల ఆశ్రమలలో అన్నదాన కార్యక్ర మాలు నిర్వహించారు. గురు వారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియం కమిటీ మాజీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ 70వ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమం లోని వృద్ధులకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శ్యామ్ పాల్గొన్నారు.

చల్లపల్లిలో సుపరిపాలనకు తొలిఅడుగు

విశాలాంధ్ర-చల్లపల్లి: చల్లపల్లిలో సుపరి పాలనకు తొలిఅడుగు కార్యక్రమం చురు కుగా సాగుతోంది. గురువారం స్థానిక 62వ బూత్ పరిధిలో టీడీపీ నేతలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరు తెలు సుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల గురించి, గ్రామాల్లో జరుగు తున్న అభివృద్ధి పనుల గురించి తెలియ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, ఎం పీటీసీ పైడిపాముల స్వప్న, పాల్గొన్నారు.

మంత్రి సారథి స్వగ్రామంలో సుపరిపాలన తొలి అడుగు

విశాలాంధ్ర-కూచిపూడి : రాష్ట్రంలో కూటమిప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో నిర్వహి స్తున్న సుపరిపాల నతొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పామర్రు నియోజకవర్గం మొవ్వ మండ లం రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్వగ్రా మమైన అయ్యంకి శివారు కారకంపాడుగ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్,యూనిట్ మరియు బూత్ ఇన్చార్జ్లు ప్రతి బూత్‌లో డోర్ టు డోర్ సందర్శించాలని సూచించారు. సంవత్సరకాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వాళ్ళ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి వీరంకి తులసీదాస్, నాయకులు కొలుసు వెంకటేశ్వరరావు కొలుసు సుధాకర్, రాజులపాటి పెద్ద మస్తాన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పై అవగాహన

విశాలాంధ్ర-గుడివాడ : ఎన్టీఆర్ స్టేడి యం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఏలూరురోడ్‌లోని కరెంట్ ఆఫీస్ వద్ద ట్రాఫిక్ ఏఎస్ఐ భాగవతి, క్లబ్ సభ్యులు ట్రాఫిక్ రూల్స్ అవగాహన నిర్వహించారు. రూల్స్ స్టిక్కర్లు వాహనాలకు అంటించి గులాబీ పువ్వు అందజేశారు. వేగం కన్నా ప్రాణం మిన్నని, సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, డ్రైవింగ్లో ఫోను మాట్లాడ వద్దని, మద్యం తాగి డ్రైవ్ చేయవద్దని, మైనా ర్లీలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వరవెంకటేశ్వరరావు, క్లబ్ అధ్యక్షుడు కోన రామారావు, కార్యదర్శి దిమ్మిటి శ్రీనివాసరావు, తమ్మినేని రామ్మో హన్, సభ్యులు మెరుగుమాల శివరామకృష్ణ, అర్జా ప్రసాద్, మున్నలూరి రామకృష్ణ, పొన్నూరు సత్యనారాయణ, పివి సత్యనారాయణ, వంగపండు బ్రహ్మాజీ, మరడాని వెంకటేశ్వరరావు, కందిపల్లి సూరి, కూరాకుల శ్రీవిష్ణు, శైలజాచౌదరి పాల్గొన్నారు.

మోసగాళ్లు మిరాకిల్ క్రైమ్ పేరుతో మోసాలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్): బురిడీ బాబాలు, కొంతమంది మోసగాళ్లు మిరాకిల్ క్రైమ్ పేరుతో ఏ విధంగా మోసాలకు పాల్పడతారనే విషయాన్ని సీనియర్ మెజిషియన్ క్రాంతి కార్ వివరించారు. గురువారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మ్యాజిక్ ద్వారా డబ్బులు సృష్టించటం సాధ్యం కాదన్నారు. కొంతమంది మోసగాళ్లు లక్ష రూపాయలు ఇస్తే కోట్లాది రూపాయలు వర్షంగా కురిపిస్తామంటూ భారీష్ గురు పేరుతో మోసాలు చేస్తున్నారన్నారు. మరికొందరు రైస్ పుల్లింగ్ పేరుతో పురాతన నాణ్యాలు, వస్తువులు వంటి వాటిని చూపించి కోట్ల రూపాయల ధర పలుకుతుందంటూ అమాయకులను మోసం చేసి డబ్బులు దండుకుంటు న్నార న్నారు. గుప్త నిధుల పేరుతో మరికొందరు మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఇటువంటి మోసాలను ప్రజలు నమ్మవద్దని మోసాలు చేసేందుకు కొందరు కేటుగాళ్లు మ్యాజిక్ చేసే మెజిసియన్ లను ఎంపిక చేసుకొని వారి చేత అనేక మోసాలు చేయి ంచి అమాయక ప్రజల దగ్గర ఎక్కువ డబ్బులు దండు కుంటున్నారని చెప్పారు. తాము చేసేది మోసం అని తెలియక అనేకమంది మెజిషియన్లు కేటుగాళ్ల బారిన పడి ఇబ్బందులు కొని తెచ్చుకుంటు న్నారు. అదే తరహాలో తన దగ్గర శిష్యరికం నేర్చుకున్న సుధాకర్ అనే వ్యక్తి కేటుగాళ్ల బారినపడి కొంతమంది ప్రజలను మోసం చేశారని క్రాంతికర్ వివరించారు. చేసిన తప్పును తెలుసుకొని నా శిష్యుడు సుధాకర్ క్రాంతి కార్ పోలీసులకు లొంగిపోయేందుకు సిద్ధంగా ఉన్నా డని, పోలీసులు న్యాయస్థానాల శిక్షల తర్వాత సుధా కర్‌కు మంచి ఉపాధి మార్గాన్ని తామంతా కల్పిం చేందుకు సిద్ధంగా ఉన్నామని సుధాకర్ చెప్పే విష యాలు గమనించి మిరాకిల్ క్రైమ్‌కు పాల్పడు తున్న ముఠాలను పోలీసు శాఖ గుర్తించి ప్రజలను అమా యక ప్రజలను రక్షించాలని అన్నారు. పోలీసు శాఖలో సైబర్ క్రైమ్ తరహాలో మిరాకిల్ క్రైమ్ విభా గాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి, హోం మంత్రిలను ప్రస్తుత డీజీపీలు కలిసి మెజిషి యన్ల అసోసియేషన్ పక్షాన వినతి పత్రాన్ని ఇవ్వ నున్నట్లు క్రాంతికార్ తెలిపారు. డబ్బు ఆశ చూపించి ఏ విధంగా మ్యాజిక్ తో మోసాలు చేస్తారో విలేకరులకు మెజిషియన్ ద్వారా చేసి చూపించారు.

సామ్‌సంగ్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7కు విశేష స్పందన

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, గెలాక్సీ జెడ్‌ఫోల్డ్ 7 కోసం అపూర్వమైన డిమాండ్‌ను అందుకున్నట్లు వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన మార్కెట్లలో ఈ స్మార్ట్‌ఫోన్ 'అవుట్-ఆఫ్-స్టాక్'గా ఉంది. అపూర్వమైన ఈ డిమాండ్‌ను తీర్చడానికి కంపెనీ నోయిడాలోని దాని తయారీ కర్మాగారంలో అవసరమైన చర్యలు తీసుకుంటోంది. సామ్‌సంగ్ ఇండియా, ఇంతకు ముందు తమ ఏడవ తరం ఫోల్డబుల్స్ గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 7ఎఫ్‌ఈ కోసం భారతదేశంలో కేవలం 48 గంటల్లో రికార్డు స్థాయిలో 2.10 లక్షల ప్రీ-ఆర్డర్‌లను అందుకున్నట్లు ప్రకటించింది. ఇది భారతదేశం లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్, వేగవంతంగా ప్రధాన స్రవంతిలోకి రావడాన్ని సూచిస్తుంది.

నిబద్ధతకు మారుపేరు 'ఉమ్మడిశెట్టి'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నిర్దిష్ట ప్రణాళికతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ నిబద్ధతకు మారుపేరుగా ఎస్‌కేపీవి హిందూ హైస్కూల్స్ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు నిలిచారని ఎస్ కే పి వి ఇందు హై స్కూల్స్ కమిటీ కార్యదర్శి కె ఎల్ వి మోహన్ రావు కొనియాడారు. 36 సంవత్సరాలుగా గణిత శాస్త్ర ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించిన ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమం హిందూ హైస్కూల్ ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మోహన్ రావు హిందూ హై స్కూల్స్ కమిటీ ఉపాధ్యక్షులు అన్నం రామకృష్ణారావు, కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ తూనికుంట్ల శ్రీనివాస్‌తో కలిసి తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కమిటీ ఉపాధ్యక్షులు అన్నం రామకృష్ణారావు మాట్లాడుతూ హిందూ హైస్కూల్ కు సుమారు 125 ఏళ్ళ ఘనచరిత్రలో వేలాదిమంది విద్యార్థులను ఉన్నత స్థానంలో నిలబెట్టిన గురుతుల్యులు ఉండటం పాఠశాల గర్వకారణం అన్నారు. ఉమ్మడిశెట్టి వెంకటేశ్వరరావు గత 36 సంవత్సరాలుగా విద్యా సేవలో తరించి ఆదర్శప్రాయంగా నిలిచారని చెప్పారు. కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ తూనికుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ హిందూ హై స్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అన్ని ఇన్‌స్టిట్యూషన్స్ నిబద్ధత అంకిత భావంతో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఉండటంతో పాటు, ఆధ్యాత్మిక, ఆరోగ్య, సేవా సంబంధిత ప్రత్యేక కార్యక్రమాలను సైతం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ చేస్తున్న యు వెంకటేశ్వరరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి వి వి హిందూ హైస్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేషన్ అధికారి డాక్టర్ వి. నారాయణ రావు, అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయుడు ఎస్. భరత్ కుమార్, ఉపాధ్యాయుల ప్రతినిధి బ్రహ్మేశ్వర రావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ తాజా ప్రచారం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన స్వదేశీ బ్రాండ్ ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ వంట నూనెల ఎంపికలో మెరుగైన, ఆరోగ్యపూరిత నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించేందుకు రూపొందించిన తన తాజా ప్రచారాన్ని ఆవిష్కరించింది. ఈ ప్రచారానికి నూతన శక్తినిచ్చేలా జాతీయ అవార్డు గ్రహీత కీర్తి సురేష్ మద్దతుగా నిలుస్తున్నారు. ఈ ప్రచారానికి కేంద్రంగా ఉన్న ఉద్దేశ్యం 'చూస్ బెటర్. ఈట్ బెటర్', ఆరోగ్యంపై అవగాహన కలిగిన ఆధునిక గృహిణి ఆలోచనలతో చక్కగా అనుసంధానమవుతుంది. రుచి, పోషణకు సమతుల్యత సాధించేలా ప్రతి పదార్థాన్ని చిత్తశుద్ధితో ఎన్నుకుంటూ, కుటుంబానికి ఉత్తమాన్ని అందించాలనే కీర్తి సురేష్ ప్రయత్నం ఈ ప్రచారానికి ప్రతిబింబంగా మారింది. ఆమె సహజమైన ఆకర్షణ, విశ్వసనీయత ఈ ఉద్యమానికి ఆమెను సరైన రాయబారిగా నిలిపాయి. ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను ఆరోగ్యకరమైన దైనందిన వంటల కోసం ఎంపిక చేయమని ఈ 'చూస్ బెటర్' ప్రచారం ద్వారా కుటుంబాలను ప్రోత్సహిస్తున్నామని సంస్థ తెలిపింది.

మైనార్టీల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

హజ్ కమిటీ చైర్మన్ హసన్ బాషా

విశాలాంధ్ర-పెడన: మైనార్టీల సంక్షేమం అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలో 5 వ వార్డులో సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కొనకళ్ళ. బుల్లయ్య తో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఇంటింటికి తిరుగుతూ ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి కరపత్రికలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా మాట్లాడుతూ2026 మక్కా హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం మైనార్టీ సోదరులకు తీపి కబురు చెప్పారు. మక్కా యాత్రకు విజయవాడ (గన్న వరం) ఎయిర్పోర్ట్ నుంచి ఎంబర్ కేషన్ చేసుకుని వెళ్లే వారికి ప్రభుత్వం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేసినటువంటి వాగ్దానం ప్రకారం ప్రతి యాత్రికుడికి లక్ష రూపాయలు ప్రభుత్వం ద్వారా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి వైపు పయనింప చేస్తూ మరొక ప్రక్క ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని అన్నారు. టిడిపి అధ్యక్షుడు శ్యామలయ్య, ప్రధాన కార్యదర్శి వాహబ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ ఖయ్యూం,(హన్ను) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి మహమ్మద్ హామీదుల్ల (గుజ్రాల్) మాజి వైస్ చైర్మన్ పులబాబు, టిడిపి నాయకుడు గఫార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తేజ జనరిక్ మందుల షాప్ ప్రారంభం

విశాలాంధ్ర-ఘంటసాల : మన ఘంటసాల గ్రామం లో దేవరకోట ఆర్ యం పి. డాక్టర్‌గా మనం దరికి సుపరిచితులైన డాక్టర్ మండవ ఉమామహేశ్వరరావు కుమా రుడు, మండవ తేజకృష్ణ ఆధ్వర్యంలో ఘంటసాల మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తేజ జనరిక్ ఫార్మసీ మందుల షాపు విశ్రాంత వైద్యులు వేమూరి బాలకృష్ణ, డిసి చైర్మన్ అయిన పూడి భాను ప్రకాష్ గురువారం ప్రారంభించారు. డి. సీ. చైర్మన్ భాను ప్రకాష్ మాటా డుతూ ఈ జనరిక్ షాపులో అన్ని రకాల బ్రాండెడ్ మందులు దొరుకుతా యని, ప్రతి పేదవాడికి అందుబాటులో ఉంటుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచు కోవాలని ఆయన పేర్కొన్నారు. మందుల షాపులో అన్ని రకాల ఇంగ్లీషు మందులు, బ్రాండెడ్ మందులు సరసమైన ధరలకే అందిస్తారని విశ్రాంత వైద్యులు బాలకృష్ణ పేర్కొన్నారు. ఘంటసాలలో ప్రజలకు డోర్ డెలవరీ సౌకర్యం కూడా కలదని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాల న్నారు. వారితోపాటు వైసిపి మండల కన్వీనర్ వేమూరి వెంకటరావు, వైసీపీ నేతలు గొర్రెపాటి గోపాలకృష్ణ, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మిక్ కళాశాలలో ముగిసిన కార్యశాల

విశాలాంధ్ర-కంచికచర్ల : స్థానిక మిక్ ఇంజనీరింగ్ కళాశాల, ఈ.సి.ఈ విభాగము ఆధ్వర్యములో ఏఎన్ఆర్ఎఫ్ చే స్పాన్సర్ చేయబడిన నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ఇంటెంట్ ఫర్ అన్ మాన్డ్ ఏరియల్ వెహికల్స్ అను అంశం పై కొనసాగుతున్న కార్యశాల గురువారం మిగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి వంశీ కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమం లో భాగంగా నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ అప్లికేషన్స్, బయోలాజికల్ న్యూరాన్స్, ప్రజెంట్ ట్రెండ్స్ ఇన్ ఎన్ ఎల్ పి ఇంటెంట్ రికగ్నిషన్ ఫర్ అన్ మాన్డ్ ఏరియల్ వెహికల్స్, తదితర అంశాల మీద తోటి అధ్యాయులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా కార్యక్రమంలో పాల్గొన్నవారందరిని మన రైతు డ్రోన్స్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి విజిటింగ్ కి తీసుకుని వెళ్ళారు. అక్కడ డి. వెంకట ప్రణయ్ డ్రోన్ టెక్ ఆఫ్ ల్యాండ్ విత్ పేలోడ్ అను అంశం పై అవగాహన సదస్సు కల్పించారు. ఇటువంటి శిక్షణల ద్వారా అధునాతన సాంకేతిక రంగాలలో జరుగుతున్న మార్పులను తెలుసుకుంటూ, వాటిలో ఎప్పటికప్పుడు పట్టు సాధించాలి అని కళాశాల ప్రిన్సిపాల్ సూచిం చారు. కార్యక్రమంలో కళాశాల సి.ఇ. ఓ. పాండురంగారావు, మేనేజ్‌మెంట్ మెంబర్ ఎం. సుహాస్, ప్రిన్సిపాల్ డా. టి. వంశీ కిరణ్, కన్వీనర్ డా. ఎం. అనిల్ కుమార్, కో కన్వీనర్ పుల్లారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగుకు

ప్రజల నుండి మంచి స్పందన

విశాలాంధ్ర-విజయవాడ: కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్ తెలిపారు.గురువారం ఉదయం విజయవాడ తూర్పు నియో జకవర్గ పరిధిలోని 4వ డివిజన్ భారతినగర్ ఏరియాలో కార్పొరేటర్ జాస్తి సాంబశివ రావు ఆధ్వర్యంలో చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, తూర్పు నియోజక వర్గ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా భారతి నగర్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించి పొందు పరచిన కర పత్రాలని ప్రజలకి అందించ డమే కాకుండా వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం మొదటి నెలలోనే వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు పెంచిన పెన్షన్‌లని, అలాగే తల్లికి వందనం పేరుతో ప్రతి బిడ్డకు తల్లికి వందనం అందచేశామన్నారు. ప్రతి మహిళకి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నామని, అలాగే ఆగష్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం కూడా అమలు కాబోతుందని కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. తూర్పు నియోజకవర్గ పరిశీలకులు వెలగ పూడి శంకరబాబు, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పేరేపి ఈశ్వర్, గొల్లపూడి నాగేశ్వరావు, వడ్లపట్ల గోపాలకృష్ణ, మిక్కిలినేనిబుజ్జి, యెర్నేని వేదవ్యాస్, జాస్తి పూర్ణచంద్ర రావు, యలమంచిలి పండు, కొర్రపాటి సురేంద్ర, చలసాని రోజా, త్రిపురనేని సౌజన్య, దేవరపల్లి ఆంజనేయులు ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.